THE ANDHRA PATRIKA, MADRAS.

ఆరవ ముద్రణము
వెల రు. 4-0-0
పోస్టేజి రు. 0-9-0
ఆంధ్ర గ్రంథమాల,
మద్రాసు 1.

ఆంధ్రపత్రిక

300272

FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO.

ఆంధ్రపత్రిక
శ్రీ ఖరనామ సంవత్సర
పంచాంగం
శ్రీ పిఠాపురి కృష్ణమూర్తిశాస్త్రి సిద్ధాంతిగారిచే గుణింపబడినది.
ఈ సంవత్సరం పంచాంగంలో చంద్రమాన, దృక్సిద్ధాంతాలప్రకారం గుణింపబడిన రెండుపద్ధతుల తిథి, నక్షత్రాదులు వేర్వేరుగా యివ్వబడినవి.
* కొత్త పంచాంగాలు సిద్ధముగానున్నవి *
100 పుటలు. ప్రతి 1-కి 0-4-0. 100-కి 16-0-0. 1000-కి 150-0-0.
రెండుప్రతులు ప్రత్యేకం 1000 కాపీలు ఒకేదఫా కొనువారి పిదువామా
ముఖపత్రమున ముద్రింపబడును వివరములతో వ్రాయుండి.
మేనేజరు - ఆంధ్రపత్రిక, మద్రాసు 1.

Regd. No. M. 1118 సంపుటం 37. సంచిక నెం. 333 వికృతి సం॥ ఫాల్గున శు॥ షష్ఠి బుధవారం 14-3-1951 విడిపత్రిక వెల 1 అణా.

'కాశ్మీర్‌పై తిరిగి దాడి జరిగితే అది భారతదేశంపై జరిగినట్లే'

అగ్రరాజ్య చతుష్టయ విదేశాంగ మంత్రుల సభ ఎజెండా సమస్య

రష్యా ప్రతినిధి ప్రతిపాదనలో మార్పు : 'జర్మనీలోని ఆక్రమణ సైన్యాల ఉపసంహరణ' ప్రసక్తి తొలగింపు

పారిస్, మార్చి 12: అగ్రరాజ్య చతుష్టయ విదేశాంగ మంత్రుల సమావేశానికిగాను మొదట ప్రతిపాదించిన ఎజెండాలో సోవియెట్ యూనియన్ నేటి రాత్రి కొన్ని మార్పులు చేసింది.

ఎజెండా తయారుచేసే నిమిత్తం విదేశాంగ మంత్రుల ప్రతినిధులు పారిస్‌లో ఈ రోజు జరిపిన ఏడవ సమావేశంలో రష్యా ప్రతినిధి పై మార్పులు వివరించాడు.

పశ్చిమ దేశాల ప్రతినిధులు మొదట ప్రతిపాదించిన ఎజెండాను గత వారంలో సవరణ చేశారు. ఆ మార్పులపై గత వారాంతంలో మాస్కోలో సంప్రదింపులు జరిపిన తరువాత సోవియెట్ ప్రతినిధి ఆండ్రీగ్రోమికో నేటి సమావేశంలో తన ఎజెండానుండి "జర్మనీలోని ఆక్రమణ సైన్యాల ఉపసంహరించడం" అనే మాటలను తొలగించారు. గ్రోమికో మొదట ప్రతిపాదించిన ఎజెండాలో "జర్మనీతో శాంతిసంధి జరుపుకోవడము, తత్ఫలితంగా జర్మనీనుండి ఆక్రమణ సైన్యాలు ఉపసంహరించడము" అనే విషయం ఉన్నది. దానికి మార్పుగా "ఐక్య జర్మనీ పునరుద్ధారణ, శాంతి సంధి జరుపుకోవడము" అని ఇప్పుడు ఉపసంహరించడమైనది.

తిరిగి రెండు విషయాలపై తమ వాదన మరోసారి వినిపించాలని రష్యా జర్మనీ విషయం [illegible] పశ్చిమదేశాల ప్రతినిధులు దృఢమైన [illegible] వ్యాఖ్యానించారు.

గ్రోమికోతో నేటి సమావేశంలో పశ్చిమదేశాల ప్రతినిధులు, తమ ఎజెండాలో ఉన్న మార్పులను నిరాకరించారు. సోవియెట్ ప్రతినిధి ప్రతిపాదనలకు పశ్చిమదేశాల ప్రతినిధులు ఇంకా సమాధానం చెప్పలేదు. సాయంత్రం కూడా జరుగుతుంది.

లండన్ శాంతిసమావేశం అభ్యర్థన

లండన్, మార్చి 12: కమ్యూనిస్టేతర జాతీయ శాంతిసంఘం యాజమాన్యంలో వెస్టుమినిస్టర్‌లోని సెంట్రల్ హాలులో నేటిరాత్రి ఒక సమావేశం జరిగింది. వక్తలు అమెరికా పేరు ప్రస్తావించినప్పుడల్లా సమావేశానికి హాజరైన 2 వేల మంది ప్రజలు నిరసన పూర్వకమైన వ్యతిరేక నినాదాలు చేశారు.

సమావేశంలో ప్రసంగిస్తూ, పశ్చిమదేశాల వారు కమ్యూనిజమ్‌లో ఉన్న మంచిని గ్రహించాలని సుప్రసిద్ధ రచయిత గొల్లాంజ్ ఉద్బోధించారు.

పారిస్‌లో ప్రస్తుతం జరుగుతున్న రాయబారాలు సఫలం కావాలనే దృఢనిశ్చయంతో పశ్చిమదేశాల ప్రతినిధులు వాటిలో పాల్గొనాలని అభ్యర్థిస్తూ ఈసమావేశం ఒక తీర్మానం చేసింది

"శాంతి స్థాపకుల" సత్యాగ్రహం

న్యూయార్క్, మార్చి 12: కొరియా యుద్ధానికికాని, మరొక యుద్ధానికి అయ్యే వ్యయాన్ని భరించడం అసంభవమని తలుస్తున్న కారణంచేత 59 మంది స్త్రీ పురుషులు మార్చి 15 వ తేదీని తమ ఆదాయపుపన్ను చెల్లించకుండా ఉండాలనికి నిశ్చయించినట్లు "శాంతిస్థాపకుల"నే పేరుతో ప్రారంభమైన ఒకసంస్థ ప్రకటించింది. ఈ ఉద్యమానికి చెందిన "పన్నుల నిరాకరణ సంఘం" పైవిషయాన్ని వెల్లడించింది.

గోవాకు అదనంగా పోర్చుగీస్ సేనలు

బొంబాయి, మార్చి 13: నాలుగు పోర్చుగీస్ పటాలాలను తీసుకుని ఒక రవాణానౌక మార్చి 5 వ తేదీన లిస్బన్‌నుంచి గోవా బయలుదేరిందని స్థానిక గోవన్ యునైటెడ్ ఫ్రంట్ కార్యదర్శి వామన్ దేశాయ్‌గారు నేడిక్కడ వెల్లడించారు. ఇప్పటి గోవాలో ఉన్న 10 వేలమంది పోర్చుగీస్, నీగ్రో సేనలకు తోడుగా ఈ నాలుగు పటాలాలు రప్పించబడుతున్నవని ఆయన అన్నారు.

ఆంధ్రకాంగ్రెస్ అధ్యక్షపదవి

సంజీవరెడ్డిగారికి డా॥ పట్టాభిగారి ఆశీర్వాదం

మద్రాసు, మార్చి 12: మద్రాసు ప్రభుత్వ మద్యనిషేధమంత్రి నీలం సంజీవరెడ్డిగారు ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడికి పోటీ చేయు సందర్భమున అఖిల భారత కాంగ్రెసు మాజీ అధ్యక్షులు డా॥ పట్టాభి సీతారామయ్యగారు, తమ ఆశీర్వచనములను, శుభాశీస్సులను తెలియజేసిరి. వారి లేఖలో సంజీవరెడ్డిగారు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడికి అభ్యర్థిగా నిలచుట ముదావహమనియు, వారికి జయము చేకూరవలెనని ఆశీర్వదించుచున్నామనియు, వారు మంత్రిపదవికి రాజీనామా ఇచ్చినను, ఆంధ్ర కాంగ్రెసు అధ్యక్షులైనచో, అది ఆంధ్రదేశానికి కారణము కాగలదనియు, అందు తెలియజేసిరి.

పార్టీకి ప్రకాశంగారి లేఖ

తనపై తీర్మానం ఉపసంహరించుకొనగోరుట

మదరాసు, మార్చి 13: శ్రీ టి. ప్రకాశంగారు, మదరాసు కాంగ్రెసుపార్టీ కార్యదర్శులకు నిన్న నొక లేఖవ్రాసి, ఫిబ్రవరి 26 వ తేదీన తనపై పార్టీలో గావించిన అభిశంసన తీర్మానం వాల్గువారాలలో ఉపసంహరించుకొనకుండినచో న్యాయస్థానములందు సభలో హాజరయి తీర్మానంచేసిన సభ్యులందరిపై చర్యగైకొందునని సూచించిరి. 26 తే. సభ క్రమవిరుద్ధమని, శ్రీ వంతు సభ్యులు హాజరుకానందున అభిశంసన తీర్మానం చర్చింపరాదని, కాంగ్రెసుపార్టీ సక్రమమైన పార్టీ కాదని తానిదివరకే బుజువుచేసి యున్నను, రాజ్యాంగచట్టంలోగల ప్రాథమిక వాక్కుల ప్రకారం తాను ప్రతిపాదించిన మంత్రులపై నిందల తీర్మానమును, స్పీకరు అంగీకరించి చర్చింపబడిన పిమ్మటగూడ, పార్టీసభ అంటూ ఒకటిజరిపి తనపై అభిశంసనతీర్మానం గావించుట, స్పీకరుఅధికారమును ధిక్కరించుటే గాక, కార్యదర్శులకు సదుద్దేశం లేదని బుజువు చేయుచున్నదని, లేఖలో ప్రకాశంగారు తెలిపిరి.

ప్రధాని నెహ్రూ ఉద్ఘాటన

పాకిస్థాన్‌తో సమాలోచనలు ఫలించే అవకాశం లేదని సూచన: బెదిరింపులకు లొంగేది లేదని హెచ్చరిక

న్యూఢిల్లీ, మార్చి 13: కాశ్మీర్ విషయంలో ఆడిన అబద్ధాలనే ఆడి, చేసిన బెదిరింపులనేచేసి, ఇండియాను అవమానపరుద్దామని, నైచ్యానికి పాల్పడచేద్దామని జరుగుతున్న ప్రయత్నాలకు భారతప్రభుత్వం తలఒగ్గబోవడంలేదని ప్రధాని పండిట్ నెహ్రూ నేడు పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ ఉద్ఘాటించారు.

భారతదేశం కాశ్మీరుకు సైన్యాలను పంపడం కుట్రతో కూడినదని పాకిస్థాన్ విదేశాంగమంత్రి జఫ్రుల్లా చేసిన ఆరోపణలను పచ్చి అబద్ధాలుగా నెహ్రూ వర్ణించారు.

కాశ్మీర్‌పై ఇకమీద దాడిజరిగితే దాన్ని భారతదేశంపై జరిగిన దాడిగానే పరిగణించడ మవుతుందని కూడా నెహ్రూ హెచ్చరికచేశారు.

ఇండియా ఆత్మగౌరవాన్ని, పరువుమర్యాదలను శంకిస్తూ, సెలల తరబడి కాశ్మీర్‌మీద జీహాద్ సాగిస్తామని ప్రచారం చేస్తున్నవారితో సమాలోచనలుగాని, రాయబారాలుగాని జయప్రదంగా నిర్వహింపబడ గలవని భావించడంగూడా అసంభావ్యంగా వున్నదని ఆయన ఈ సందర్భంలో స్పష్టంచేశారు.

ఇంతలో ఒక విలేఖరి లేచి, కాశ్మీర్ మీద ఎట్టి దాడి జరిగినా అది ఇండియామీదనే జరిగినట్లు భావిస్తారా? అని ప్రశ్నించగా నెహ్రూ, తప్పకుండా భావిస్తాం అని సమాధానం చెప్పారు.

కాశ్మీర్ విషయాన్ని గూర్చి నేడు పత్రికావిలేఖరుల సమావేశంలో నెహ్రూ వ్రాసుకు వచ్చిన ఒక ప్రకటనను చదివారు. ఈ ప్రకటన సారాంశం ఇది:

భద్రతాసంఘంలో కాశ్మీర్‌ను గూర్చి చర్చలు జరుగుతున్నప్పుడు సాధ్యమైనంతవరకు నేను మౌనంగుండకూడదని పూరుకున్నాను. అదీగాక, ఇండియా పాకిస్థాన్‌లు ఈ విషయంలో ఏదో ఒక అంగీకారానికి రావడం మంచిదనే ఉద్దేశంతో, అట్టి ప్రయత్నాన్ని భంగించే మాటలు మాట్లాడకుండా కూడా పూరుకొన్నాను. ఇప్పుడు గూడా యీ విషయమై ఏమీ ప్రస్తావించకుండా వుండేవాడ్నేగాని, జఫ్రుల్లాఖాన్ భద్రతాసంఘంలో శుద్ధఅబద్ధాలు ప్రస్తావిస్తున్న కారణంగా పూరుకోలేక పోయాను.

అసలు యీ కాశ్మీరువ్యవహారం ఏమిటి? ఈ సమస్య ఎట్లాబయలు దేరింది? అన్నవిషయాలు తెలుసుకోవడం అంతకష్టమైన పని ఏమీకాదు. భారతజాతీయ కాంగ్రెస్‌కు, షేక్ అబ్దుల్లా నాయకత్వంలో కాశ్మీరులో బయలుదేరిన జాతీయఉద్యమానికి సంబంధం ఉండం గూడా ఒక పెద్ద కుట్రక్రిందనే జఫ్రుల్లా వర్ణించాడు. ఇది కుట్రేఅయితే, యీ జఫ్రుల్లాలు, ఇంకాఅతనితోటి పాకిస్థానీలు చాలామంది దేశంలో స్వాతంత్ర్యోద్యమాన్ని ప్రత్యక్షంగానో, పరోక్షంగానో అణచడానికి తోడ్పడిన సమయంలోనే 20 ఏండ్ల క్రిందటే ప్రారంభమైంది. అదీకాక, ముస్లిం లీగు ఎప్పుడూ గూడా సంస్థానాలలో ఎట్టి సంస్కరణలుజరగడానికి అనుకూలంగావున్న రోజులు కన్పించవు.

అదీకాక ఈ సందర్భంలో మరో విషయాన్ని గూడా జ్ఞప్తికి తెచ్చుకోవాలి. కాశ్మీర్ మీద దండయాత్ర జరిపిన ఆరు నెలల దాకా తివనేనలు అక్కడ వున్నట్లు పాకిస్థాన్ అంగీకరించిన పాపాన పోలేదు. ఆతరువాత అంగీకరించింది. నిజం అయిన విషయాన్ని నిర్మొగమాటంగా చెప్పాలంటే పాకిస్థాన్ కాశ్మీర్ విషయంలో ఆదినుంచీ గూడా యథార్థ విషయాలను దాస్తూ, ఆ దాస్తున్నదాన్ని మతద్వేషాన్ని రెచ్చగొట్టడంద్వారా రక్షించుకోవాలని ప్రయత్నించేస్తూ వచ్చింది. ఈ ప్రయత్నం మనకునచ్చలేదు. మనం దాన్ని ప్రతిఘటించాం. మనమే కాదు, కాశ్మీర్‌లోని అభ్యుదయ శక్తులన్నీ ఈ దమన విధానాన్ని ప్రతిఘటిస్తున్నాయి. ఈ శక్తులు 20 సంవత్సరాలుగా కాశ్మీర్ విముక్తికోసం పోరాటం సాగిస్తూవున్నాయి. ఈ అన్నికారణాలవల్ల ముస్లింలీగు మతద్వేష విధానంగాని, జాతిద్వయ సిద్ధాంతంగాని, కాశ్మీర్‌లో పాదులు కట్టలేకపోయినాయి.

జరిగిన కొన్ని సెలలుగా పాకిస్థాన్‌లో ఇండియామీద ఏదో జీహాద్ ప్రారంభించాలన్న ప్రచారం విరివిగా సాగుతున్నది. ఈ ప్రచారం పూర్వం తానుచేసిన తీర్మానాలకు నిఘార్సులకు ఎంతవరకు లగివుందో, భద్రతాసంఘం ఆలోచించుకోవాలి. ఈవిషయం మాకు చాలా ముఖ్యమైంది. ఇట్టి నాతో వర

(2-వ పేజీ చూడుడు)

పాకిస్థాన్ సైన్యంపై 'కుట్ర' ఆరోపణ

—(o)—

విలేఖరి ప్రశ్నకు నెహ్రూ సమాధానం

న్యూఢిల్లీ, మార్చి 13: "పాకిస్థాన్‌లో ఇటీవల ప్రకటింపబడ్డ కుట్ర (సైనికోద్యోగులకుట్ర) విషయమై మన హైకమీషనర్ వివరాలను తెలియజేశారా? ఆ కుట్రకు కాశ్మీర్‌తో సంబంధం ఉన్నదా?" అని నేడిక్కడ పత్రికా విలేఖరుల గోష్ఠిలో ఒక విలేఖరి భారత ప్రధాని నెహ్రూని ప్రశ్నించాడు.

ఇటీవల పాకిస్థాన్ విదేశాంగమంత్రి జఫ్రుల్లా భద్రతామండలిలో మాట్లాడుతూ కాశ్మీర్ ఆక్రమణకు ఇండియా 'కుట్ర' పన్నినదనిచేసిన ఆరోపణలనుగురించి ప్రస్తావన జరుగుతున్నప్పుడు ఈ ప్రశ్న వేయబడ్డది.

దానికి పండితనెహ్రూ సమాధానం ఈ విధంగా ఉన్నది.

"మామూలుగా వచ్చే పద్ధతిలోనే హైకమిషనర్ కొన్ని సంగతులు తెలియజేశారు. ఆ కుట్రతో ఇండియాకు ఎటువంటి సంబంధమూ లేదని పాకిస్థాన్ రక్షణ మంత్రి చెప్పినమాటమీకుజ్ఞాపకం ఉంటుంది. అట్లాగే కాశ్మీరుకుకూడా దానితో సంబంధంలేదని భావిస్తున్నాము."

'ఆటంబాంబు ప్రయోగంవల్ల సమస్యలు పరిష్కారం కావడం కల్ల'

ఐసెన్‌హోవర్ ప్రకటనపై ప్రధాని నెహ్రూ విమర్శ

న్యూఢిల్లీ, మార్చి 13: "ఆటంబాంబుల ప్రయోగం ఏ ఆశయాన్నీ సంతృప్తికరంగా సాధించలేదు" అని తాను లోగడ విలేఖరులగోష్ఠులలో వెల్లడించిన అభిప్రాయాన్ని భారత ప్రధాని నెహ్రూ నేడు తిరిగి వెలిబుచ్చారు.

"యుద్ధంలో ఆటంబాంబు ప్రయోగంవల్ల శత్రువుకి తగినంత నష్టం కలుగుతుందని అంటే, దానిని 'తక్షణం' ఉపయోగిస్తాను." అని అట్లాంటిక్ సైన్య సర్వసేనాని ఐసెన్‌హోవర్ చేసిన ప్రకటనపై వ్యాఖ్యానిస్తూ పండితి నెహ్రూ పైఅభిప్రాయాన్ని తిరిగి ఉద్ఘాటించారు.

"ఆటం ఆయుధాలను ఉపయోగించే విషయంమీద నా అభిప్రాయాలను అనేకసార్లు వెల్లడించాను. బాంబుప్రయోగ నిపుణులు చెప్పగా నాకు తెలిసినదానిని పట్టి, అన్ని పక్షాలూ ఆటంబాంబులను భారీ దామ్తులో ఉపయోగిస్తే బాంబులు పడ్డచోట తీవ్రనష్టం కలగటమేకాక, రేడియంకిరణ తిరంగాలు ప్రపంచ మంతటా వ్యాపించి మానవులందరికీ హాని కలిగించగలవని తెలుస్తున్నది. ప్రపంచంలో వున్న యావత్తు వృక్షాలేకాక 200 కోట్ల ప్రజానీకానికి దెబ్బ తగులుతుంది. మరి కొందరు 100 కోట్ల మందికి హాని కలుగుతుందని అంటున్నారు. మీ ఇష్టం వచ్చిన వాదాన్ని మీరు అంగీకరించండి," అని ఆయన వివరించారు.

"ఆటం ఆయుధాలను యుద్ధంలో ప్రయోగించటంలో మన ఉద్దేశం ఏమిటి? మన లక్ష్యం ఏమిటి? యుద్ధం అన్నది ప్రజల మనస్సులో ఉన్న ఒక లక్ష్యాన్ని సాధించటంకోసమే జరుగుతుంది కాని కేవలం నాశనం చేయటానికే కాదుగదా; ఒక లక్ష్యాన్ని సాధించటానికిగల ఆటంకాలను తొలగించటానికే పోరాటం జరుగుతుంది.

అయితే 100 కోట్లమంది ప్రజలు నాశనం కావటమో లేక వికలాంగులు కావటమో సంభవించే సందర్భంలో తానుకూడా తుడిచిపెట్టుకునిపోకుండా నిలిచే లక్ష్యం ఏదీ, ఇప్పుడు నాకు కనిపించటంలేదు. ప్రపంచాన్ని శారీరకంగానూ, నైతికంగానూ ఇంతటి భారీఎత్తులో కుంగదీసే చర్య ఏదయినా, దానివల్ల ఎటువంటి ప్రయోజనమూ సమకూరదు. ఎటువంటి ఆశయమూ నెరవేరదు." అని పండితి నెహ్రూ స్పష్టంచేశారు.

'ఆహారశాఖపై మీరే అధ్వర్యం వహించండి'

న్యూఢిల్లీ, మార్చి 13: దేశము నందలి క్లిష్ట ఆహారసమస్యను పరిష్కరించుటకుగాను ప్రధాని పండిత నెహ్రూగారు ఆహారశాఖను స్వీకరించి స్వయంగా పరిపాలించవలెనని నేడు ఒక పత్రికావిలేఖరి ఆయనను కోరెను. ఈ సూచనవల్ల ప్రధాని కొంచెం కలవరం చెందినట్లు సూచనలు ఆయన ముఖములో ఒక్క నిమిషము కనవచ్చెను. ఐనప్పటికి ఆయన తేరుకొని యీ సూచన సరి క్రొత్తదికాదని, ఇటీవల తాను పునరుద్ధరణశాఖ మంత్రుల సభలో సమన్వయించుచుండినప్పుడు దేశసమస్య లన్నిటిలోను అతి ముఖ్యమైన పునరుద్ధరణకు సంబంధించిన శాఖను తాను స్వీకరించవలెనని కోరియుండినదని చెప్పిరి. ఏ శాఖను తాను ప్రత్యక్షముగా పరిపాలించనప్పటికి ఆ శాఖల కార్యకలాపములకు తాను చాలాకాలము వినియోగించవలసియుండెనని, అప్పుడప్పుడు ఆ శాఖల వ్యవహారములలో జోక్యముగూడ కలిగించుకొనవలసి వచ్చుచుండెనని పండితుడు విలేఖరితో చెప్పెను. విదేశాంగ వ్యవహారములకు తాను వినియోగించుచుండిన కాలముకంటె అంతకంటె ముఖ్యమైన ప్రభుత్వ వ్యవహారములకు తాను యెక్కువ కాలము వినియోగించుచుండెనని ప్రధాని పండితి నెహ్రూగారు వెల్లడించిరి.

హోంగ్‌చాన్‌కు సమీపంగా సమితి బలాలు

టోకియో, మార్చి 13: కొరియా మధ్యరంగంలో ఐక్యరాజ్యసమితి బలాలు హోంగ్‌ఛాన్‌కు కొలదిమైళ్ళ దూరంలో ఉన్నవి. ఒక సెల క్రిందట తాయున్న ప్రదేశాన్ని సమితి బలాలు తిరిగి చేరుకున్నవి.

క్రిందటి సెలహోంగ్‌చాన్ సమితి కైవసం కాకుండా నిరోధించే నిమిత్తం చైనా సైన్యాలు చాలతీవ్రమైన యెదురుదాడులు జరిపినవి. తత్ఫలితంగా సమితి బలాలకు విశేషమైన నష్టాలు సంభవించినవి. పైగా కమ్యూనిస్టు సైన్యాల దాడికి నిలువలేక తిరోగమించవలసి వచ్చింది.

ఈ పర్యాయం చైనా సైన్యాలు మధ్యరంగంనుండి వెనుకకు పోతున్నవి. పోరాటం జరుపవలసిన అవసరంకూడా లేకుండా హోంగ్‌చాన్ నగరాన్ని వశపరచుకునే స్థితిలో అమెరికా అష్టమ సైన్యం ఉన్నది.

హున్‌చోనదివద్ద సమితి బలాల పురోగమనం నిరోధించడానికి కమ్యూనిస్టు సైన్యాలు ఇకముందు ప్రయత్నం చేయవచ్చునని తెలుస్తున్నది.

టిబెట్ సమస్యపై పెకింగ్‌లో చర్చలు

దలైలామా ప్రతినిధివర్గం చైనా రాజధానికి వెళ్లుతున్నదని నెహ్రూ వివరణ

న్యూఢిల్లీ, మార్చి 13: టిబెట్టు సమస్యా పరిష్కారం నిమిత్తం త్వరలోనే దలైలామా ప్రతినిధులకూ, చైనాప్రభుత్వానికీ మధ్య సమాలోచనలు ప్రారంభం కానున్నట్లు భారతప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ నేడు పత్రికా విలేఖరుల సమావేశంలో వెల్లడి చేశారు.

ఈ సమాలోచనల నిమిత్తం దలైలామా ప్రతినిధులు ఇప్పుడు పెకింగ్‌కు ప్రయాణమై పోతున్నట్లు గూడా ఆయన ఈ సందర్భంలో వెల్లడిచేశారు.

టిబెట్టు ప్రతిపత్తి విషయమై చైనా ప్రభుత్వ విధానంలో భారతప్రభుత్వం ప్రమేయం పెట్టుకున్న అవంతరం ఏమన్నా మార్పువచ్చిందా? అన్నప్రశ్నకు సమాధానం ఇస్తూ; గత పాతికవీండ్ల నుంచో అంతకుముందు నుంచో టిబెట్టు చైనాలో అంతర్భాగంగా వుంటూ స్వయం పాలిత ప్రాంతంగా వ్యవహరింపబడుతూవుంది. కాని రాష్ట్రీయస్వయంపాలనా స్వరూపం ఏమిటో మాత్రం ఎవరికీ తెలియదు. ఇప్పుడు అది నిర్వచింపబడవలసివుంది. ఈ విషయంలో చైనా ప్రభుత్వం విధానంలో కొల్కక్రమేణా కొంత మార్పు గూడా కన్పిస్తూనే వుంది. ఇక యిప్పుడు ఈ సమాలోచనలు ఆస్వయంపాలనాధికారం ప్రాతిపదికగా జరుగుతాయని భావించవలసివుంది. అని నెహ్రూ సమాధానం యిచ్చారు.

టిబెట్టులో చైనాసేనల ప్రవేశం విషయమై ప్రస్తావిస్తూ, అవి ఆదిలో తూర్పు టిబెట్టులో కొంతదూరం తోసుకువచ్చి అక్కడ ఆగిపోయినాయని, ఆ తరువాత, సైన్య సంచలనం అచ్చట ఆ స్థితిలోనున్నట్లు తెలుసు తెలియదు తిలియదు తేలే. ఈ వ్యాపారం మరి కొంతవరకు దెబ్బతినవచ్చునని, అయినా ఇప్పుడట్టి తొందర ఏమీ లేదని, అట్టి కొత్త ప్రభుత్వం అచ్చట సెలకొన్నప్పుడు ఆ విషయమై చూచుకోవచ్చునని ఆయన స్పష్టం చేశారు.

సందర్భంలో స్పష్టంచేశారు.

టిబెట్టు సమస్యను ఆయుధ బలప్రయోగంతోగాక ఇతర మార్గాలద్వారా చైనా పరిష్కరించుకోదూస్తున్నదా? అన్న ప్రశ్నకు సమాధానంగా నెహ్రూ, టిబెట్టులోవున్న చైనా సేనలు చాలా తక్కువగానే వున్నా, ఆ పరిసరాలలో వున్న చైనా భూభాగంలో మాత్రం చాలా సేనలు కేంద్రీకరింపబడివున్నాయన్నారు.

ప్రశ్న : టిబెట్టులో కొద్దిగా సేననువుంచి, బయట బ్రహ్మాండమైన సేనను మోహరించి వుంచి రాయబారాలు జరపడం బెదిరింపడం క్రిందకురాదా?

నెహ్రూ : ఒక పెద్ద రాజ్యంతో, మరో చిన్న రాజ్యం వ్యవహరించడంలో యిట్టివి ఎప్పుడూ వుండనే వుంటుంది

ప్రశ్న : మంత్రివాల నిమిత్తం పెకింగ్‌లోని మన రాయబారి వచ్చేటట్టు [illegible] న్నాడా?

నెహ్రూ : అట్టి భావం యింకా ఏదీ చూపలేదు.

టిబెట్టులో సంప్రాప్తమైన పరిస్థితుల మూలంగా ఈ రెండు దేశాల మధ్య సత్సంబంధాలు కొంతవరకు దెబ్బతిన్నట్లు పండిట్ నెహ్రూ అంగీకరించారు. అదీకాక టిబెట్టులో ఏకొత్త ప్రభుత్వమో తలయెత్తితే ఈ వ్యాపారం మరి కొంతవరకు దెబ్బతినవచ్చునని, అయినా ఇప్పుడట్టి తొందర ఏమీ లేదని, అట్టి కొత్త ప్రభుత్వం అచ్చట సెలకొన్నప్పుడు ఆ విషయమై చూచుకోవచ్చునని ఆయన స్పష్టం చేశారు.

తన శిరోజములకేది మంచిదో ఆమెకు తెలియును.
మీకు తెలియునా?
(కేశవర్ధిని వాడినవారిలో ఒకరి తల ఫోటో. టచింగుచేయనిది.)
తెలియకపోతే, ఆమె మార్గము ననుసరించి ఇప్పటి నుండే మీ శిరోజములకు కేశవర్ధిని వాడండి. ఈ కేశసంపద సర్వకాలము మీ సొమ్మే అవుతుంది.
క్రమము తప్పకుండ కేశవర్ధిని వాడితే, అది వెంట్రుకల పొడవును, కాంతిని వృద్ధిపరచుటే కాక, మధ్యవయసు మళ్ళేవరకు తలవెంట్రుకలు నిండుగాను తుమ్మెద రెక్కల వలె నల్లగాను, నిగనిగలాడునట్లును వుండేలాగున చేయును.
కేశవర్ధిని
కేశవర్ధిని వాడి అందమైన కురులను పెంచుకొనండి.

జ్యోతి పెయింట్ అండ్ వార్నిష్ ఇండస్ట్రీస్ లిమిటెడ్.,
1-సి, బెంగాలి బజారు రోడ్డు,
అలందూర్, మద్రాసు 16
నందలి వారి క్రొత్త ఓట్టింగులో తమ ప్రాడక్టులను తయారుచేయుదురని తెలుప సంతసించుచున్నారు.

గంటల పంచాంగం

వికృతి సం॥ ఫాల్గున శు॥ షష్ఠి
1951 సం॥ మార్చి 14 బుధవారం
బు॥ షష్ఠి ఉ 7-32 రోహిణి 24-0 వర్జ్యం రా 10-21 ల 12-9 కు.
శు॥ సప్తమి మార్చి 15 గురువారం
గు॥ సప్తమి ప 9-55 రో ఉ 7-17 వర్జ్యం ప 1-35 ల 3-23 కు.



ఆంధ్రపత్రిక

ఒరులేయని యొవరించిన నరవరి,
యప్రియము తన మనంబున కగు దా
నొరులకు నదిసేయకునికి పరాయణము
పరమధర్మవదమును కెల్లన్. (మహాభారతము)

వికృతి సం॥ ఫాల్గున శు॥ షష్ఠి
బుధవారం

ఆంధ్ర విశ్వకళాపరిషత్తు

ఆంధ్ర విశ్వకళాపరిషత్తు ఏర్పడి పాతికసంవత్సరములైనది. క్రమముగ దేశమునందలి ప్రధాన విశ్వవిద్యాలయములలో నొకటిగ నభివృద్ధి చెందినది. ఇందుకు డాక్టర్ రామలింగారెడ్డిగారినిస్వి రామకృషి, కార్యదక్షత ఎక్కువగ తోడ్పడిన వని చెప్పవచ్చును. విశ్వవిద్యాలయముపై వారికి గల ప్రాబల్యమును బట్టి బాలకాలము ఆంధ్రవిశ్వకళాపరిషత్తు రామలింగారెడ్డిగారి స్వంత వ్యవహారమనుభావముకూడగలదు. కట్టమంచి రామలింగారెడ్డిగారు ఉపాధ్యక్షులుగ నున్నంతకాలము వారును పరిషత్తును తమ స్వంత శ్రద్ధతగనే పరిగణించి పనిచేసిరి. దాదాపు రెండు దశాబ్దములు ఉపాధ్యక్షుడుగ నున్నను రాయలసీమ కళాశాలలను ఆంధ్ర విశ్వకళాపరిషత్తునందు చేర్చలేకపోయిరి. వారును, బెజవాడ గోపాలరెడ్డిగారును తదితరులును ఈవిషయములో జరిపిన ప్రయత్నము లన్నియు విఫలమయ్యెను. ఇప్పటికైనను ఈ సమస్య పరిష్కారమైన విశ్వకళాపరిషత్తు అభివృద్ధి చెంది ఆంధ్ర విశాలమునను, ఆంధ్ర సమైక్యతకు ఇప్పటికంటె ఎక్కువగ తోడ్పడగలదు.

నేడు ఆంధ్రవిశ్వకళాపరిషత్తు విద్యావిషయములందు సాటి విశ్వవిద్యాలయములకు దీనికిని తీసిపోని స్థితికి వచ్చెను. కాని ఈ పరిషత్తు స్థాపనను సూచించిన ఉపసంఘము వారు ఏర్పరచిన లక్ష్యము లన్నియు ఇప్పటికి సిద్ధింపలేదు. ఆంధ్ర ప్రజానీకమునకును, విశ్వకళాపరిషత్తునకును ఉండవలసినంత సన్నిహితత్వము నేడు లేదని అంగీకరింపక తప్పదు. 1951-52 ఆయవ్యయ అంచనాలను సెనెట్ సభయందు ప్రతిపాదించుచు యున్. బి. పి. పట్టాభిరామారావు పరిషత్తు అవసరములను, ఆర్థికస్థితిని గురించి వెల్లడించిన వివరములు ఆందోళనకరముగ నుండుటకు ఈ సన్నిహితత్వము లేకపోవుటే. గత రెండు మూడు సంవత్సరములలో ఆంధ్ర కోస్తాజిల్లాలలో అనేక కళాశాలలు వెలసినవి. మరికొన్ని కళాశాలలను స్థాపించుటకు ప్రయత్నములు జరుగుచున్నవి. వివిధ ప్రాంతములందలి విద్యార్థుల సౌకర్యము కొరకు ఇట్టి కళాశాలలు అవసరమే. కాని విశ్వకళాపరిషత్తు వివిధ ప్రాంతముల కృషిని సమన్వయము చేసి, రాష్ట్రావసరముల దృష్ట్యా ఈ కళాశాలల స్థాపనము జరుగునట్లు మరాడకల్గిన, శాస్త్రవిషయక కళాశాల స్థాపన అటు విశ్వకళాపరిషత్తు, ఇటు రాష్ట్రప్రభుత్వ ఆర్థికస్థితి చక్కబడువరకు ఆగ నవసరము లేదు.

విశ్వకళాపరిషత్తు శాఖలన్నింటిని ఒకే ప్రాంతమున కేంద్రీకరించుటవలననే గోవిందరాఘవ అయ్యరు కమిటీ ఏర్పరచిన లక్ష్యములకు విఘాత మేర్పడినది. వికేంద్రీకరణకు లోగడగాని, వర్తమానము నందుగాని ఎట్టి ప్రయత్నములు జరుగలేదు. ఇప్పటి అధికారులు అసలు ఆ విషయమునే విస్మరించినట్లు కన్పించుచున్నది. కనుకనె ఆంధ్రవిశ్వకళాపరిషత్తు ఆంధ్రప్రజ ఆదరణను, అభిమానమును తగినంతగ పొందలేకుండెను.

1951-52 వ సంవత్సరములో భూగర్భశాస్త్ర గ్రాడ్యుయేటు కోర్సునుప్రారంభింపవలసియున్నదని, అందుకు రాష్ట్ర ప్రభుత్వము ఇరువది వేలరూపాయిలను మంజూరు చేసెనని బడ్జెట్ ప్రతిపాదకులు తెల్పిరి. ఈ కోర్సును ప్రారంభించు సందర్భమునైనను పరిషత్తు అధికారులు ఇతర ప్రాంతములను దృష్టియందుంచుకొనిన, రాష్ట్ర ప్రభుత్వము చేయునున్న కొద్ది సహాయమునకు చిరకాలము కృతజ్ఞతలను తెలుపుటతో తృప్తిచెందియుండ నవసరము లేదు.

గోవిందరాఘవ అయ్యరు కమిటీవారు రాష్ట్ర ప్రభుత్వము పరిషత్తు స్థాపనకు 30 లక్షల రూపాయిలును, నిర్వహణకు సాలీనా అయిదారు లక్షల రూపాయిలు ఇవ్వవలెనని 1920 లో సూచించిరి. రాష్ట్ర ప్రభుత్వ మిప్పటికిని ఇంచుమించు నార్షిక గ్రాంటును ఆ మొత్తమునకే పరిమితము చేసియుంచెను. ఈ మూడుదశాబ్దములలో ఏర్పడిన ఆర్థిక, సాంఘిక పరిస్థితుల దృష్ట్యా రాష్ట్రప్రభుత్వము ఈ వార్షిక గ్రాంటును హెచ్చుచేయవలసి యున్నది. "శాస్త్ర పరిశోధనాలయమును అధునికమొనర్చుటకు దాదాపు 15 లక్షల రూపాయిలు అవసరమని ఇందుకు రాష్ట్ర ప్రభుత్వ మిచ్చునట్టి మొత్తము మూడు నర లక్షల రూపాయిలు మాత్రమే యగును" అని పట్టాభిరామారావు గారు తెల్పిరి. రాష్ట్రప్రభుత్వము ప్రత్యేక గ్రాంటును ఇవ్వలేకున్న వార్షికగ్రాంటు నైనను హెచ్చుచేసినచోగాని ఇట్టి పనులను పూర్తి చేయుట విశ్వకళాపరిషత్తుకు ఎన్నటికి సాధ్యముగాదు. పరిషత్తు అధికారులు ప్రభుత్వ గ్రాంటులను అభ్యర్థించుటతో బాటు ప్రజలనుండి విరాళములను సేకరించుటకును కృషి చేయుట అవశ్యకము.

ఎన్నికలు

ఈఏడాది జరిగి తీరుతవని నెహ్రూ హామీ

న్యూఢిల్లీ, మార్చి 13: 1951 నవంబర్‌లోనో, తప్పితే డిసెంబర్‌లోనో తప్పనిసరిగా సార్వజనిక ఎన్నికలు జరగగలవని భారత ప్రధాని నెహ్రూ నేడు విలేఖరుల గోష్ఠిలో వెల్లడించారు. ఎన్ని ఇబ్బందులు వచ్చినా, దీనికి తిరుగులేదని ఆయన అన్నారు.

"దేశంలో ఏ ప్రాంతంలోనయినా ఎన్నికలు జరగటానికి వీలు లేకపోతే మిగిలిన ప్రాంతాల్లోనయినా జరపబడతవి. కొన్ని ప్రాంతాలు ఎన్నికలకు సిద్ధంగా లేకపోతే వాటికి కొంత వ్యవధి ఇవ్వబడుతుంది. ఎన్నికల బిల్లును ఆమోదించకముందే పార్లమెంటు ప్రస్తుత సమావేశాన్ని వాయిదా వేయటం జరగదు" అని ఆయన వివరించారు.

కమ్యూనిస్టులు : ఎన్నికలు

ఎన్నికల్లో కమ్యూనిస్టులు విరుద్ధమై వేయబడ్డ ఒక ప్రశ్నకు జవాబిస్తూ నెహ్రూ ఈ విధంగా అన్నారు.

"కొన్ని రాష్ట్రాల్లో కమ్యూనిస్టుపార్టీ మీద నిషేధం ఉన్నప్పటికీ, కమ్యూనిస్టులు వ్యక్తిగతంగా ఎన్నికలలో పాల్గొనటానికి ఆటంకం ఉండదు. ఏదయినా వర్గం ప్రభుత్వంమీద యుద్ధాన్ని ప్రకటిస్తే దానిమీద చర్య తీసుకొనబడుతుంది. దానికి ఎన్నికలతో సంబంధంలేదు. ఎవరయినా మాదగ్గరకు వచ్చి, "మేము మీమీద యుద్ధం చేస్తున్నాము. కాని రాజ్యాంగాన్ననుసరించి మీరు మామీద చర్య తీసుకోనటానికి వీలులేదు, మమ్మల్ని మామూలుగా ప్రవర్తించనివ్వాలి" అని అడుగుతారా?

ఇప్పుడు దేశంలో మనం పోరాడుతున్నది కమ్యూనిస్టులతో కాదు, దౌర్జన్య వాదులతోనే. కమ్యూనిస్టులమీదనే వ్యవహరిస్తున్నట్లయితే, దేశంలో అన్ని ప్రాంతాల్లో పార్టీని ఎందుకు అనుమతిస్తాము?"

ప్రశ్న :—కమ్యూనిస్టుపార్టీ విధానంలో మార్పు వచ్చినట్లు ప్రభుత్వానికి తెలుసా?

నెహ్రూ :—విధానాన్ని మార్చుటంలో అత్యుత్తమమార్గం. ఆచరణలో దానిని చూపించుటమేకాని మాటలు చెప్పటం కాదు. అంతేకాదు, ఆ మాటలతో చెప్పిన విధానంకూడా దౌర్జన్యవిధానానికి ఆస్థే ఎడంగాలేదు... దేశంలో కమ్యూనిస్టు నిజాన్నిగురించి జరిగే తర్జన భర్జనలు సందిగ్ధ పరిస్థితిని కలిగిస్తున్నవి. కలియుగాంతాన్ని గురించిన కబుర్లు హెచ్చరుగా ఆ సమస్య అప్పుడప్పుడూ పైకి వస్తూ ఉంటుంది. కమ్యూనిస్టు అభిమానులూ, వ్యతిరేకులూ పరస్పరం నిందించుకొనటం జరుగుతున్నది.

కొత్తపన్నులవల్ల వసూలయ్యే పెద్ద మొత్తాలు

జాగ్రతగా వినియోగపర్చాలని పార్లమెంటుసభ్యుల విమర్శ

న్యూఢిల్లీ మార్చి 12: పార్లమెంటులో నేడు బడ్జెట్టుమీద జరిగిన చర్చల్లో సభ్యులు ప్రభుత్వం మంజూరు చేయవలసిందిగా కోరిన మొత్తాలను జాగ్రత్తగా వినియోగ పరచవలసిందని హెచ్చరించారు.

పండిట్ హృదయనాథకుంజ్రూ దామోదరలోయ ప్రాజెక్టు విషయాన్ని, ప్రభుత్వ గృహనిర్మాణ కర్మాగార విషయాన్ని ఎత్తికొని, ఎంతఅందంగా ప్రభుత్వం డబ్బు ఖర్చు పెడుతున్నదీ ఇవి వివరిస్తున్నాయని, మరి అధికోహారోత్పత్తి విషయంలో రిజర్వ్ బ్యాంకు బులిటిన్‌ను చూస్తే ఎవరికైనా కంగారు ఎత్తక తప్పదని అన్నారు. 1950 మార్చి నుంచి 1951 మార్చిదాకా కొత్తగా 60 కోట్ల రూపాయలు కాగితపు రూపంలో రిజర్వ్ బ్యాంకు విడుదల చేసిన విషయాన్ని గూర్చి ప్రస్తావిస్తూ, ఈ విధంగా ద్రవ్యోల్బణానికి దిగడం మంచిదికాదని, నగదు మార్కెట్టును అదుపులో వుంచడానికి గట్టి చర్యలు తీసుకోవాలని పండిట్ కుంజ్రూ సూచించారు. సైన్యాలను తగ్గించి, ఖర్చులను పొదుపు చేయాలని ఆలోచించడం ఎంతవరకు సమంజసమోగూడా విచారించవలసిన అవసరాన్ని గూర్చి ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

శ్రీ చిలీ రాంభగత్ మాట్లాడుతూ ఆదాయ వ్యయపట్టికగా బడ్జెట్టు బాగున్నదంటూ, ఆర్థిక సూత్రపరంగా అంతి బాగుండలేదేమో నన్న అభిప్రాయాన్ని వెల్లడించారు. అవసరవస్తువుల సరఫరాను, పంపిణీని ప్రభుత్వమే స్వయంగా నిర్వహించడం మంచిదని శ్రీ ఎ. కె. దామోదరన్ సూచించారు. అధికోహారోత్పత్తి కార్యక్రమం జయప్రదం కావాలంటే ప్రభుత్వం సేద్యగాండ్రకు భూములను యివ్వడం ఒక్కటే మార్గమని శ్రీ ఎ. పి. సిన్హా వాదించారు. నజీరుద్దీన్ అహ్మద్ రూపాయి మారకం రేటును పునః పరిష్కరించడం అవసరమని, పాకిస్తాన్, ఇండియా రూపాయలను స్వతంత్రంగా వదిలివేస్తే, పాకిస్తాన్ రూపాయి కిమ్మత్తు తగ్గిపోతుందని అన్నారు. బడ్జెట్టులో సూచించిన ప్రకారం పన్నులు ఎక్కువగా విధించడంవల్ల బీదలకు చేకూరే మేలు ఏమీ లేదని శ్రీ కె. యల్. వాల్మీకి భావించారు. పన్నులవల్ల వచ్చిన ఆదాయాన్ని సరిగ్గా వినియోగించ గల్గితే, పన్నులు హెచ్చించడంవల్ల నష్టం ఏమీలేదని, యింతవరకు ప్రభుత్వం నడిచిన వ్యవహారం చూస్తే, సరిగ్గా యీధనం వినియోగింపబడుతుందన్న నమ్మకం కంగల్గడం లేదని శ్రీ ఎన్. నూధవరావు అన్నారు. శ్రీ దేవీదత్ పంత్ మాత్రం ఆర్థికమంత్రి ఈపరిస్థితులలో ఇంతకన్నా మంచి బడ్జెట్టును తయారు చేయడం అసాధ్యం అని ఉద్ఘాటిస్తూ ఈపరిస్థితి నుంచి గడిచి భారతదేశం భయపడాలంటే బ్రిటిష్ ప్రభుత్వం తన ప్రయోజనాల నిమిత్తం నిర్మించిన పాలక మంత్రాంగ స్వరూపాన్ని శ్రేయోరాజ్యా ధర్మ విధానంగా మార్చుకుంటూ రావాలని సూచించారు.

పూర్వం వైస్రాయి కౌన్సిల్లో ఆహార సభ్యుడుగా పనిచేసిన జె. పి. శ్రీవాస్తవా భారత ప్రభుత్వ ఆహార విధానాన్ని తీవ్రంగా విమర్శించారు. భారత దేశానికి ధాన్యం పంపడం విషయమై అమెరికాలో పెరుగుతున్న ప్రతిఘటననుగూర్చి గూడా ఆయన ప్రస్తావించేసరికి డిప్యూటీ ఆహార మంత్రి శ్రీ తిరుమలరావు కల్పించుకొని, ఈప్రతిఘటనను గూర్చిన వార్తలన్నీ పట్టి ప్రచార భావ నిష్టములైనవని, వాటిల్లో ఎంత నిజం వున్నది విచారించకుండా గౌరవ సభ్యులు ఇట్టి ప్రసంగాలు చేయడం తగదని వారించారు.

శ్రీజె. పి. శ్రీవాత్సవా ప్రసంగాన్ని రాజ్ బహదూర్ తీవ్రంగా విమర్శించారు. శ్రీవాత్సవా వైస్రాయి కౌన్సిల్‌లోవున్నప్పుడు తెలుగులో శిరీ లక్షలమంది జనం అన్నమో రామచంద్రా అంటూ చచ్చిపోయినసంగతిని పరామర్శించి, ఇప్పుడు అట్టి పరిస్థితి దేశంలో కల్పించకపోవడాన్ని శ్రీ వాత్సవా గుర్తించడం అవసరమని కోరారు. అమెరికా ధాన్యాల విషయమై శ్రీ వాత్సవా విసిరిన మాటలకు సమాధానంఇస్తూ ఇండియా తన ఆత్మను ఎన్నడు అమ్ముకోదని ఉద్ఘాటించాడు. ప్రభుత్వం ఎంత ఉదారంగా ప్రవర్తించినా పెట్టుబడిదార్లు విరుసుకుకూర్చోడాన్ని విమర్శిస్తూ, సమయం వచ్చినప్పుడు పరిశ్రమల నన్నింటిని ప్రజాపరంచేయకతప్పదని రాజ్ బహదూర్ హెచ్చరించారు. ప్రభుత్వం తన ఆర్థిక విధానం ఏమిటో స్పష్టం చేయవలసినఅవసరం ఎంతైనా కన్పిస్తున్నదని శ్రీ బి. వై. దేశపాండే వాదించారు. మనది మిశ్రమ ఆర్థిక విధానం అయితే, ఆ మిశ్రమ విధాన స్వరూపాన్ని దేశానికి వివరించడం అవసరమని ఆయన సూచించారు.

బడ్జెట్టుమీద చర్చకు మామూలుకన్నా ఒక రోజును ఎక్కువగా కేటాయించడం అవసరమని స్పీకర్ మావ్‌ల్లంకర్ చేసిన సూచనను పార్లమెంటువారు ఆమోదించారు. అనంతరం చర్చను రేపటికి వాయిదా వేశారు.

ఆంధ్ర ప్రాంతములో కొత్త పోలీసుతాణాలు

ముఖ్యమంత్రి వివరణ

మదరాసు, మార్చి 18: 1946 నుండి ఆంధ్రప్రాంతములో కొత్తగ 97 పోలీసు స్టేషన్లు 82 అవుటు పోస్టులు ఏర్పాటు చేయబడినవనీ ఇందువలన సాలీనా రు. 10,57,868 లు ఖర్చు అధికమవుతుందనియు, ప్రతి పోలీసుస్టేషనులో ఎంతమంది పోలీసులున్నది వెల్లడించుట క్షేమంగాదని ముఖ్యమంత్రి నేడు అసెంబ్లీలో శ్రీ బి. యస్. మూర్తి ప్రశ్నకు వ్రాతపూర్వక సమాధానము ఇచ్చిరి.

గోపాలసు కేసు

రెండవ నిర్బంధపు ఉత్తరువు కోర్టు ధిక్కారమగునా కాదా?

మాజీ అడ్వకేటు జనరలు ప్రకటన

మదరాసు, మార్చి 13: ఎ. కె. గోపాలను, హెబియసు కార్పసు పిటిషను విచారణ సందర్భమున కోర్టు ధిక్కారం జరిగినట్లు నిర్ణయించు విషయము నేడు న్యా॥ పి. సత్యనారాయణరావు న్యా॥ చింతలసుంటరాఘవరావుగార్లు విచారించిరి.

గోపాలన్ను యీ కోర్టువారు విడుదల చేసిన వెంటనే ప్రభుత్వంవారు తిరిగి నిర్బంధపు టుత్తరువు జారీచేసి అరెస్టు చేసినందున, అతను తిరిగి హెబియసు కార్పసు అర్జీ దాఖలు చేసుకొనెను. దాన్ని విచారించునపుడు, రెండవ ఉత్తరువు కోర్టు ధిక్కారము నేరము క్రిందకు వచ్చునని, అతని వకీలు కె. కె. నంబియారు సూచించియుండెను. న్యాయమూర్తి సత్యనారాయణరావుగారు, ఆ సందర్భమున మదరాసుప్రభుత్వంవారు అడ్వోకేటు జనరలు, ప్రభుత్వ ఉన్నతోద్యోగులు "కుట్ర" చేసిరని నుడివియుండిరి. కుట్ర అన్నమాట, ఉపయోగించుట అనవసరము అన్యాయము, కోర్టుహక్కోదాకు తగియుండలేదు. కనుక దాన్ని ఉపసంహరించుకొని ప్రతికలవారిని ప్రకటింప కోరవలెనని, నిన్న కోర్టులో గోపాలను కేసులో ప్రతివాదము చేసిన మాజీ అడ్వకేటు జనరలు కుట్టి కృష్ణమీననుగారు ప్రకటన గావించిరి.

"నిర్బంధ ఉత్తరువులో కాలపరిమితి సూచింపలేదను కారణమున ముద్దాయిని కోర్టువారు విడుదల చేయుదురని ప్రభుత్వానికి తెలియగానే, కొత్త ఉత్తరువు జారీచేయదలచిరి. కోర్టువారు విడుదలచేసిన తరువాతనే దాన్ని అమలు జరుపదలచిరి. గాని, కోర్టు ఉత్తరువును ధిక్కరించు ఉద్దేశ్యముతో కాదు. తానేమి ప్రభుత్వంతో కలిసి 'కుట్ర' చేయలేదు. కుట్ర అను పదముయొక్క పూర్తి అర్థము న్యాయమూర్తికి తెలియకన్నా లేమో! కుట్ర అనగా రహస్యంగా అక్రమచర్యలు, అన్యాయం చర్యలు నేరం చేయుటకు పలువురు కలసి పన్నిన పన్నాగము. 37 సం॥లు న్యాయవాదిగా గడపిన నన్ను కుట్రచేసితిననుటకు న్యాయమూర్తికి తగిన ఆధారం లేదు" అని మీననుగా రనిరి.

న్యా॥ సత్యనారాయణరావుగారు : ప్రభుత్వ డిప్టీ కార్యదర్శి పి. రామచంద్రను ఐ. సి. ఎస్. గారు తమ వాజ్మూలములో "ముద్దాయి విడుదల చేయబడవచ్చునని ప్రభుత్వానికి తమ న్యాయ సలహాదారులు చెప్పినందున వారితో పూర్తిగ సమాలోచించిన పిమ్మట రెండవ నిర్బంధపుటుత్తరువు జారీ చేయబడెను." అని నిగలదు. బాధ్యతగల ప్రభుత్వోద్యోగి అట్లన్నందున రెండవ ఉత్తరువుగూర్చి మీకు తెలుసునను కొంటిని.

మీనను-20 గజాల దూరంలోనున్న నన్ను పిలిపించి, విచారించవలసింది. నా పరోక్షమున నేను కుట్రచేసితి ననుట న్యాయంకాదు. సబబుగాదు. మీకు తగియుండలేదు. రెండవ ఉత్తరువుసంగతి నాకు తెలియదని యిపుడు చెప్పుచున్నాను. నా సత్ప్రవర్తనగూర్చి ఆలోచితి మయిన విమర్శ చేసినందున ఉపసంహరించుకొనవలెను. న్యా॥ ప్ర. సు. రావుగారు: రామచంద్రను వాజ్మూలము ననుసరించి నేనట్లనుట న్యాయమేనని నాయభిప్రాయము.

మీనను-నాకు తెలియదని యిపుడు చెప్పుచున్నాను.

న్యా॥ సత్యనారాయణరావు: ఇపుడు చెప్పుచున్నారు కనుక అంగీకరించుటకు ఆక్షేపణలేదు. కాని నేనట్లనుటకు ఆధారం లేదన్నారు కనుక ఆధారం చూపితిని. ప్రభుత్వంవారు తప్పుడు ప్రకటనలుచేస్తే మేము బాధ్యులము కాము. ఇంతకు అడ్వకేటు జనరలు పబ్లికు ప్రాసిక్యూటరుకాక యితర న్యాయసలహా దారులన్నట్లు మీరు తెలుపగలరా? మీనను - అడ్వకేటు జనరలుగా నన్ను ప్రభుత్వం సంప్రదించలేదని నేననను. న్యా॥ రాఘవరావు—మీ ప్రకటన విన్నాము. న్యా॥ సత్యనారాయణరావుగారు సమాధానం చెప్పిరి. దీనితో తృప్తి పడలేరా. ఇంకా యీ విషయం విచారించాలా? ఆ మాట ఉపసంహరించాలని పట్టు పట్టెదరా?

మీనను — న్యాయమూర్తి సమాధానం నాకు తృప్తిగ లేదు. నేను ప్రభుత్వ ఉద్యోగులు కుట్రదారుల మనుట....

న్యా॥ స. రావు—ఈ విషయం తీర్పు మిగిలి యున్న కేసుకి సంబంధించినది. మధ్యలో మీరు ప్రకటన చేసిరు. ప్రభుత్వాన్ని, యిప్పటి అడ్వోకేటు జనరలుని అసలు జరిగిందేమో తెలుసుకోంది మీరిట్లనుట ఆక్షేపణీయము.

మీనను—కేసు తీర్పు చెప్పినప్పుడు యీ విషయం తిరిగి ఆలోచింప వచ్చును.

నేడు కోర్టువారు అడ్వకేటు జనరలు తిరువెంగడాచారి గారిని ప్రభుత్వంవారి న్యాయ సలహాదారు లనుగా ఎవరినిప్రశ్నించిరి. రెండవ నిర్బంధపు టుత్తరువుగూర్చి అడ్వకేటు జనరలుకి ఎందుకు తెలుపలేదు అని ప్రశ్నించిరి. ఈ సమాచారము స్పష్టంగా తెల్పుటకుందు ప్రభుత్వం వారును, కోర్టు వారును తమతమ బాధ్యతలను సరిగా నిర్వహించుట అవసరమని న్యా॥ రాఘవరావుగా రనిరి.

అ. జనరలు—ప్రభుత్వ న్యాయ సలహాదారులనగా అడ్వకేటుజనరలు, పబ్లికు ప్రాసిక్యూటరు, న్యాయశాఖ కార్యదర్శి అని అందరికి తెలుసు.

న్యా॥ రా. రావు:-వాజ్మూలమిచ్చిన రామచంద్రనుగారు, కొన్ని విషయాలు తెలుపుట అవసరము.

తరువాత కోర్టువారు యీదినవ విషయములగూర్చి రామచంద్రను, డిప్టీ కార్యదర్శి వద్దనుండి 14 తే. లోగా ఒక వాజ్మూలం దాఖలుచేయాలని ఉత్తరువు చేసిరి : (1) మొదటి వాజ్మూలంలో పేర్కొన్న న్యాయ సలహాదారులు ఎవరు. (2) తీర్పు చెప్పకముందు జారీచేసిన రెండవ నిర్బంధపుటుత్తరువుగూర్చి, తీర్పు చెప్పచున్న పుడుకోర్టులో హాజరయియున్న ప్రభుత్వ న్యాయసలహాదారుగ అడ్వకేటు జనరలుని అసలు జరిగిందేమో తెలుసుకోంది మీరిట్లనుట ఆక్షేపణీయము.

మీనను—తీర్పు చెప్పినప్పుడు యీ విషయం తిరిగి ఆలోచింప వచ్చును.

నేడు కోర్టువారు అడ్వకేటు జనరలు తిరువెంగడాచారి గారిని ప్రభుత్వంవారి న్యాయ సలహాదారు లనుగా ఎవరినిప్రశ్నించిరి. రెండవ నిర్బంధపు టుత్తరువుగూర్చి అడ్వకేటు జనరలుకి ఎందుకు తెలుపలేదు అని ప్రశ్నించిరి. ఈ సమాచారము స్పష్టంగా తెల్పుటకుందు ప్రభుత్వం వారును, కోర్టు వారును తమతమ బాధ్యతలను సరిగా నిర్వహించుట అవసరమని న్యా॥ రాఘవరావుగా రనిరి.

అ. జనరలు—ప్రభుత్వ న్యాయ సలహాదారులనగా అడ్వకేటుజనరలు, పబ్లికు ప్రాసిక్యూటరు, న్యాయశాఖ కార్యదర్శి అని అందరికి తెలుసు.

న్యా॥ రా. రావు:-వాజ్మూలమిచ్చిన రామచంద్రనుగారు, కొన్ని విషయాలు తెలుపుట అవసరము.

తరువాత కోర్టువారు యీదినవ విషయములగూర్చి రామచంద్రను, డిప్టీ కార్యదర్శి వద్దనుండి 14 తే. లోగా ఒక వాజ్మూలం దాఖలుచేయాలని ఉత్తరువు చేసిరి : (1) మొదటి వాజ్మూలంలో పేర్కొన్న న్యాయ సలహాదారులు ఎవరు. (2) తీర్పు చెప్పకముందు జారీచేసిన రెండవ నిర్బంధపుటుత్తరువుగూర్చి, తీర్పు చెప్పచున్న పుడుకోర్టులో హాజరయియున్న ప్రభుత్వ న్యాయసలహాదారుగ అడ్వకేటు జనరలుగారికి ఎందుకు తెలుపలేదు.

మొరాకో సమస్య

స్వాతంత్ర్యం ఇచ్చితీరాలని నెహ్రూ ఉద్ఘాటన

న్యూఢిల్లీ, మార్చి 13: ప్రెంచి ప్రభుత్వానికి, మొరాకో స్వాతంత్ర్యానికి పోరాడుతున్న జాతీయవాద, అభ్యుదయక వర్గాలవారికి ఒడంబడిక కుదుర్చుతుందని ఆశిస్తున్నట్లు భారతప్రధాని పండితనెహ్రూ విలేఖరులసభలో ఈ రోజున ప్రకటించారు.

ఆయన ఇంకా ఇలా చెప్పారు :-

"మొరాకోలోని జాతీయవాద పక్షమైన ఇస్తిక్‌లాల్ ఉద్యమంతో నాకు గత 24 సంవత్సరాలకుపైగా సంబంధమున్నది. నా ద్వారా భారతజాతీయ కాంగ్రెసుకు కూడా ఆ పక్షంతో సంబంధాలు ఉన్నవి. ఇస్తిక్‌లాల్ ఉద్యమంతో జోక్యం చేసుకోవాలని కాంగ్రెసు కోరడంలేదు.

"యుద్ధకాలంలో అమెరికా అధ్యక్షుడు రూజ్‌వెల్టు మొరాకో వచ్చిన సందర్భంలో ఒక పర్యాయం ఉత్తరాఫ్రికా దేశాలకు స్వాతంత్ర్యమియాలని చెప్పారు.

"మొరాకోకు స్వతంత్రం ఈయకుండా అక్కడి పరిస్థితిని చక్కపరచడం సాధ్యం కాదు. యుద్ధకాలంలో చేసిన వాగ్దానాలను గౌరవించడం అన్ని పక్షాలకు మంచిది."

కాశ్మీరు విషయంలో పశ్చిమదేశాలు అవలంబించిన వైఖరి ఫలితంగా ఆ దేశాలపట్ల మన వైఖరి పునఃపరిశీలించడం జరుగుతుందా అని ఒక విలేఖరి ప్రశ్నించగా పండిత నెహ్రూ ఇలా సమాధానం చెప్పారు: "ఇతర దేశాల వైఖరివల్ల మన సిద్ధాంతాలలో మార్పు రాదు. వాటిలో బలప్రభుత్వాలు అంతరించాలనేది ఒకటి. ప్రపంచంలోని ఆసక్తులకు ఇదే మూలకారణంగా ఉన్నది. జాతి విచక్షణ అంతంచేయాలనేది మరొకటి.

"ఇటీవల కరాచీలో జరిగిన ముస్లిం మహాసభలో కొన్ని తీవ్రమైన మూర్ఖపు ప్రసంగాలు జరిగినవి. వాటిని కొన్ని దేశాలు అధిక్షేపించినవి. ఈ విషయాన్ని పాకిస్తాన్ పత్రికలు ప్రచురించడం లేదు."

హైద్రాబాద్‌లో సర్వసమగ్రమైన ప్రజాప్రభుత్వం

19-వ తేదీ సంస్థాన కాంగ్రెస్ కార్యవర్గంలో చర్చ

హైదరాబాదు, మార్చి 12: ఒక్కముఖ్య మంత్రి తప్ప మిగిలిన అందరూ సర్వథా ప్రజాప్రతినిధులే ఉండగల మంత్రివర్గ నిర్మాణ ప్రతిపాదన ఒకటి ఈ నెల 19-వ తేదీ జరగనున్న సంస్థాన కాంగ్రెసు కార్యవర్గం సమావేశంలో చర్చింపబడనున్నది.

వచ్చేయెన్నికలవరకూ హైదరాబాదులో సర్వసమగ్రమైన ప్రజాప్రభుత్వాన్ని స్థాపించదగునన్న సంస్థాన కాంగ్రెసుకోరికను భారత ప్రభుత్వ సంస్థానాలశాఖకు తెలుపుకోవడానికై ఇటీవలనే ఢిల్లీ వెళ్లివచ్చిన సంస్థాన కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ దిగంబరరావు బిందూగారు తాముచేసిన ప్రతిపాదనలపై ఇండియా ప్రభుత్వంవారు చేసిన ప్రతిప్రతిపాదనలను తమ కార్యవర్గంవారి యెదుట నివేదింపనున్నారు.

ప్రజాప్రతినిధులను డిప్యూటీ మంత్రులనుగా నియమించడం ఆ ప్రతిపాదనలలో ఒకటని అభిజ్ఞవర్గాలవారు విశ్వసిస్తున్నారు.

మా విలేఖరి యీ క్రింది విశేషాలు తెలుపుతున్నాడు :-

రెండు మాసాల్లోనే క్రొత్తమార్పు

హైదరాబాదు, మార్చి 18: "ప్రస్తుత ప్రభుత్వంలో మరి రెండునెలల్లోనే కొత్త మార్పురాబోతున్నది. సంపూర్ణ ప్రజాప్రభుత్వం ఏర్పడనున్నది" అని బాధ్యత తెలిసిన ఒక సంస్థాన కాంగ్రెసు ప్రతినిధి చెప్పాడు. ప్రస్తుత విషమ పరిస్థితులనుంచి హైదరాబాదు గడచి గట్టెక్కవలెనంటే ప్రభుత్వంలో మార్పు చాలా అవసరమనీ, అది ఎంత త్వరగా జరిగితే అంతమంచిదనీ బిందూగారు ఢిల్లీలో ప్రధాని నెహ్రూగారితో కాక్కి చెప్పినట్లుకూడా ఆ ప్రతినిధి చెప్పాడు. హైదరాబాదు మంత్రివర్గం ప్రజాప్రతినిధి మయం కావాలనీ, ప్రస్తుత ముఖ్యమంత్రి వెల్లోడీగారు సలహాదారుగా ఉండవగుననీ బిందూగారు చెప్పారట. నిరుద్యోగము, శాంతిభద్రతలు, ఇంకా ఇటువంటి ముఖ్యసమస్యల విషయంలో సక్రమంగా, సవ్యంగా పని నెరవేరాలంటే నలుగురేనలుగురు కాంగ్రెసు వారితో కూడుకొని యున్నట్టి మంత్రివర్గం ఎంత మాత్రమూ సఫలం కాలేదనికూడా బిందూగారు నచ్చజెప్పారట. ఈ విషయంలో, ఎంత ప్రచారం చేసినప్పటికీ, పట్టి ప్రచారాలతో పని గడవదనిన్నీ, సంస్థానాన్ని ఇప్పుడు ముఖ్యంగా ఎదుర్కొంటున్న సమస్య నిరుద్యోగ సమస్యనీ, దాన్ని తీర్చడానికి ఇప్పటి సంస్థాన ఆర్థికస్థితి ఎంతమాత్రమూ వీలివ్వడం లేదనీ కూడా ఆయన నెహ్రూగారికి విశదం చేశారట.

సంస్థానకాంగ్రెస్ ప్రతిపాదనలకే గనక సమ్మతించేటట్టయితే ఇప్పట్లో రెవిన్యూ, విద్యామంత్రిగావున్న బూర్గుల రామకృష్ణరావుగారు మొట్టమొదటి ప్రజాహితముఖ్యమంత్రి అవుతాడని విశ్వసనీయ వర్గాలద్వారా తెలియవస్తున్నది.

హైదరాబాద్ హోంమంత్రి జాల్నావయనం

సికిందరాబాదు, మార్చి 18: శాలుగురోజుల సంచారం తలపెట్టి హైదరాబాదు హోంమంత్రి యం. శేషాద్రిగారు గతరాత్రి జాల్నాకు బయలుదేరి వెళ్ళారు. అక్కడ ఆయన కమ్యూనిస్టులని అనుమానితులైన సుమారు 1200 మందిని నిర్బంధించిపెట్టియున్నట్టి స్పెషల్ కాంపు జెయిలును తనిఖీ చేస్తాడు.

జెయిల్ డైరెక్టరు సి. జె. భవనానిగారు కూడా ఇవాళ జాల్నాకు వెళ్ళారు. హోంమంత్రి తిరిగి 16-వ తేదీబాదు ఇక్కడికిచేరుకొంటారు.

కాశ్మీర్ : నెహ్రూ ఉద్ఘాటన

(1-వ పేజీ తరువాయి)

ఇంలో ఎట్టి సం

అధికాహారోత్పత్తి కార్యక్రమము

మదరాసు, మార్చి 14: మంత్రి వర్గ ఆహారోత్పత్తి ఉపసంఘము నిన్న సాయంత్రము ముఖ్యమంత్రి శ్రీ కుమారస్వామి రాజా అధ్యక్షతన క్రింద సమావేశమై కొన్ని చిన్న ఇరిగేషన్ స్కీములను మంజూరు చేసిరి.

చిత్తూరుజిల్లా కొరహత్తి తాలూకాలో కట్టూరు, మరో 4 గు వెర్వలకు నీరుసప్లయి అవుటకు కళింగనది నుండి ఒక కొత్త సప్లయి చానెల్‌ను త్రవ్వుటకు మంజూరుచేసిరి. ఇందుకు సుమారు 1½లక్షలు ఖర్చు అంచనా వేసిరి

పశ్చిమ గోదావరిజిల్లా నరసాపురం తాలూకా లింగం బోయనపర్లు, తోరపల్లు గ్రామములలో ఇరిగేషన్ సౌకర్యములు ఒసగు రు 146000 లు ఖర్చుఅయ్యే స్కీమును ఒక దానిని మంజూరు చేసిరి. దీనివలన 1175 యకరములు కొత్తగ ఆయకట్టు క్రిందికి రాగలవని అంచనా వేసిరి.

గాంధి పాత ఉత్తరాలు 40 పౌనులకు విక్రయం

లండను, మార్చి 12: 1947 సం॥ లో గాంధిమహాత్ముడు స్టీఫెన్‌హౌజ్‌హావున్ అనే ఒక ఆంగ్లేయ మిత్రునకు వ్రాసియుండిన మూడు పాత ఉత్తరములను అతడు 40 పౌనులకు నేడు విక్రయించెను. ఆ ఉత్తరములను గ్రంథవ్యాపారులు కొన్నారు. హౌజ్‌హావును యిప్పుడు 69 సం॥ వయస్సువాడు. గాంధి మహాత్ముని జీవితకాలములో యితడు ఆయనయందు చాలా గౌరవభావముకలవాడై నిరాడంబర సాత్విక జీవితమును గడపుచుండెను. మహాత్ముని ఉపదేశములను గూర్చిన ఒక చిన్న గ్రంథమును ఇతడు గత యుద్ధారంభ కాలములో ప్రకటించి యుండెను.

మొదటి యుత్తరములో మహాత్ముడు ఈ శ్రేందిరీతిగా వ్రాసెను: మానవుని కండ్లయెదుట అనేక ఘోరకృత్యములు జరుగుతూ ఉంటే వాటినిచూస్తూ అసహాయునివలె ఊరకయుండుటయేనా మానవధర్మము? అని నేను శంకించుచున్నాను. ఇప్పుడు ఇక్కడ సంభవించుచున్న విషయములనైతిరి నా అసహ్యంగా ఉంది. కొని, మానవకోటి కంతకూ భగవంతుడేమి చేయదలంచియున్నాడో చూచెదముగాక." ఈఉత్తరమును మహాత్ముడు 1947 అక్టోబరులో ఢిల్లీనుండి వ్రాసెను.

రెండవ ఉత్తరములో మహాత్ము డిట్లు వ్రాసెను రాట్నమునున్నూ, రాట్నము యొక్క నిజతత్వమునున్నూ భారతదేశము ఎంతకాలము అనుసరించియుండగలదనే విషయమై మీకు కలిగిన సందేహము పూర్తిగా త్రోసివేయదగినదికాదు. నేను బాగా ఆలోచించినపిమ్మటనే పూర్తిగా త్రోసివేయడానికి వీలు లేదని అంటున్నాను. ఎందుచేతనవగా, బాహ్యాలక్షణాలు మనలను తరచు భ్రమింపజేస్తూ ఉంటాయి. నాచుట్టు అనేక యంత్రాగారములు వృద్ధిపొందుతూ ఉన్నాయికాని, రాట్నము విషయంలోను దాని యొక్క పరమార్థము విషయములోను నాకు అచంచల విశ్వాసము నానాటికీ మరింత జ్వలమగుచున్నది.

ప్రజలు తిండిపతండములుగ చూస్తున్నారు.

సంసారం

జనతా టాకీస్‌లో (పల్లవరం)

ప్రతిదినం 2 ఆటలు సా. 6 గం. రా. 10 గం. శుక్ర, శని, ఆదివారములు మ. 2 గం. లకు మాటినీ.

Leprosy & Leucoderma,

Acute or Chronic. Partial or Total. and whatever the Cause may be. cured radically and permanently in four weeks Guaranteed cent per cent success. Particulars on request

KAMALA WORKS, PANCHPOTA, WEST BENGAL

వేట్రివేల్ కవచము

అపూర్వమైన తాయిత్తు. దీనిని ధరించిన వారికి లాటరీలలోను, ప్రణయాలలోను జయం అనారోగ్యము. దీర్ఘవ్యాధులు నయమగును గ్రహచారఫలాలను, సుకృతం చేయును కోరినవారికి నవదిన పూజచేసి పంపబడును సాధారణ కవచం రు 3-12-0. తక్షణ ఫలితాలకు రు 27-8-0. వి. పి. పి. లు పంపబడవు వివరములకు:

శ్రీ మణి, పోస్టు బాక్సు నెం. 44 S. సికింద్రాబాదు.

ప్రభు యేసు మాట † వినండి.

మనుష్యుడు రొట్టెవలన మాత్రము కాదు గాని దేవుని నోటనుండి వచ్చు ప్రతిమాట వలనను జీవించును. దయతో దేవుడు తన వాక్యము ఇచ్చెను. ఆ వాక్యము రక్షణకరమైనది. మనుష్యుని క్రొత్తగా సృష్టించును. క్రొత్త మనస్సును. హృదయమును, నడతయును. దయచేయును.

The Roses, Kotagiri, Nilgiris.

పోలీసు సిబ్బందిలో 741 మంది తొలగింపు

హైద్రాబాదుప్రభుత్వ వ్యయం తగ్గించే ఉద్దేశ్యం

హైదరాబాదు, మార్చి 12: ఖర్చు తగ్గించే ఉద్దేశ్యంతో ఒక డిప్యూటీ కమిషనరూ, నిజాంప్రభువు కొలువులో వున్న మరి ముగ్గురు ఇన్‌స్పెక్టర్లతో సహా పోలీసు సిబ్బందిలోనుంచి 741 మందిని తీసివేయడానికి హైదరాబాదు ప్రభుత్వంవారు నిశ్చయించారని తెలుస్తున్నది.

ఈపంకల్పం జూన్ నెల నుంచి కార్యరూపం దాలుస్తుంది. ఇందుమూలాన ఏటా 6 లక్షలుపైగా ఖర్చు తగ్గుతుంది.

'పోలీసులు దర్యాప్తు సరిగా జరపనేలేదు'

బీబీనగర్ కేసులో అడ్వొకేట్ జనరల్ వాదన

హైదరాబాదు, మార్చి 12: "నా అభిప్రాయంలో నిజానికి రజ్వీ ప్రభుత్వమే అయియుండి నట్టి అప్పటి హైదరాబాదు ప్రభుత్వపు జోక్యం తరువాత ఆ బీబీనగరు సంఘటనల విషయంలో పోలీసులు దర్యాప్తు సరిగా జరపనే లేదు." అని అడ్వొకేట్ జనరల్ వి. రాజారామయ్యగారు ఇవాళ హైదరాబాదు హైకోర్టు వారికి విన్నవించారు.

డివిజన్ బెంచివారి యెదుట పునర్విచారణకు వచ్చిన బీబీనగరు బందిపోటు కేసులో డిఫెన్సు వారులకు సమాధానంగా అయ్యరు గారు మాట్లాడుతూ ఇంకా ఇట్లన్నారు: "ఆ సంఘటనలను గురించి స్థానిక పత్రికల్లో వార్తలు వెలువడగానే, అప్పటి ముఖ్య మంత్రిగా ఉండినట్టి మీర్ లాయక్‌అలీ ఈదుష్ట సంఘటనల వార్తను బయటికి పొక్కనీకుండా అణచివేద్దామనే ఉద్దేశ్యంతో సమాచార శాఖ డైరెక్టరును పిలిచి సదరు పత్రికా వార్తలను ఖండించ వలసిందిగా ఆజ్ఞాపించారు. అంతే యేమిటికి? రజాకార్లు ముఖ్యపాత్ర వహిస్తున్న ఈ కేసులో పోలీసులు మరియొక్కవ కలుగ జేసుకోవడం అప్పటి ఆ ప్రభుత్వానికి బొత్తిగా ఇష్టం లేదన్నమాట."

అంటూ ఇంకా ఆయన వాదిస్తూ ఉండగానే వేళ అయిపోబట్టి, కోర్టువారు నేటికి సభ చాలించారు.

హోలీపండుగనాడు బుక్కా చల్లడం కూడదు

హైదరాబాదు, మార్చి 12: ఈ నెల 22, 23 తేదీల్లో హోలీపండుగ సందర్భంగా హైదరాబాదు సికిందరాబాదుల్లో నడి వీధుల్లోగాని, నలుగురుచేరే బహిరంగస్థలాల్లోగాని ఎక్కడా రంగు (వసంతపు) నీళ్లు, బుక్కా చల్లడం సమీచీనం చేయరాదని హైదరాబాదు పోలీసు కమిషనరు నిషేధాజ్ఞ జారీ చేశారు.

శాంతిభద్రతలను కాపాడడానికే ఈ చర్య గైకొన్నట్లు సదరు ఉత్తరువులో కమిషనరు వెల్లడించారు.

ఉస్మాన్‌గంజ్‌లో అగ్నిప్రమాదం

సికిందరాబాదు, మార్చి 12: నగరంలో కల్లా మంచి వర్తకవాణిజ్య కేంద్రమైన ఉస్మాన్‌గంజ్‌లోని ఒకానొక ఇనుపవర్తకుడి గిడ్డంగిలో ఉన్నట్టుండి అగ్నిజ్వాలలు లేచాయి.

గాలీగూడా నుంచివచ్చిన అగ్నిని నిర్వాపణ యంత్రాలు మూడు గంటలపాటు తదేకంగా పనిచేసి, చివర కెల్లాగయితేనేమి, ఆ మంటలు పక్క కట్టడాలకు వ్యాపించకుండా చేశాయి.

ఈ అగ్నిప్రమాద కారణంమటుకు ఇంతవరకూ తెలియరాలేదు.

హైదరాబాదు వార్తలు

ఆంధ్ర సారస్వత పరిషత్తువారు నుంగంపేటలో ఆడెపు లక్ష్మయ్య, కె. నారాయణస్వామి, గాండ్ల వీరయ్యగార్లు ఉచిత ఉపాధ్యాయులుగా గల రాత్రి పాఠశాలను ఇటీవల స్థాపించిరి. రామాలయం పేటలో గోపయ, శ్రీనివాసాచారిగార్లు అధ్యాపకులుగాగల ఒక వయోజన పాఠశాలను, పుల్లారు లో నల్లాన్ చక్రవర్తుల నరసింహాచార్యులుగారి ఔదార్యముతో ఒక వయోజనపాఠశాలను స్థాపించిరి. మేడిపల్లిలో నోతురాజు పరాంకుశరావు, నారాయణరావుగార్లు అధ్యాపకులుగా గల ఒక రాత్రి పాఠశాలను స్థాపించిరి. దోమడుగు, గుమ్మడిదల, యార్నుగూడెం, కట్టవనుకగూడెంలో కూడా రాత్రి పాఠశాలలు స్థాపించిరి.

ఓరుగల్లులో దేశాయిపేటలో డా॥ చంద్రంగారి అధ్యక్షతనను జరిగిన బహిరంగసభలో రామకోటేశ్వరరావుగారు ప్రసంగించిరి. ఆరెపల్లి నూతన గ్రంథాలయ స్థాపన జరిగినది. తంగేల రంగాచార్యులుగారి అధ్యక్షతనను సభజరిగినది. రాజబీర ఆర్యగారి అధ్యక్షతనను నరేంద్రనగరములో అక్షరాస్యతాప్రచారము జరిగినది.

పశ్చిమ యూరప్‌పై రష్యా దురాక్రమణకు దిగితే,-

అమెరికా ఆటంబాంబు ప్రయోగిస్తుందని ఐసెన్ హోవర్

వాషింగ్టన్, మార్చి 12: "పశ్చిమయూరప్ రష్యా చేతిలో పడేట్లుగా ఉంటే, అమెరికా తన దగ్గరవున్న సర్వాయుధాలనూ, ఆటంబాంబులతో ప్రయోగించవలసి ఉంటుంది," అని జనరల్ ఐసెన్ హోవర్ సెనేట్ విదేశవ్యవహారాల, సాయుధబలాల కమిటీల ఎదుట సాక్ష్యమిస్తూ హెచ్చరించారు.

అట్లాంటిక్ సర్వసేనాని "యుద్ధమేవస్తే, నవనైతెన్యంగల 15 కోట్లమంది అమెరికన్ ప్రజలు 19 కోట్ల మంది ఎనకపడిఉన్న సోవియట్ ప్రజలను ఓడించగలర"న్న విశ్వాసాన్ని కూడా వెల్లడించారు.

"ఇప్పుడు సోవియట్ నాయకులు యుద్ధాన్ని ప్రకటిస్తే వాళ్ళకన్నా తెలివితక్కువ మొద్దులు ఉంటారు. యూరపు రక్షణకు అదనంగా అమెరికన్ సేనలను పంపాలి. 12 డివిజన్ల సైన్యం నాకుఇస్తే చాలు. దానిని నాశనం చేయగల రష్యన్ సైన్యం అసేదవుండదు. నాలక్ష్యం యూరపును రక్షించటమే గాని, సోవియట్ యూనియన్‌నిదాడాడిచేయటం కాదు" అని ఆయన వివరించారు.

మాజీ యుద్ధమంత్రి సమర్థింపు

అమెరికా మాజీ యుద్ధమంత్రి రాబర్ట్ పాటర్సన్ నేడు న్యూయార్క్ రెడియోలో ప్రసంగిస్తూ, జనరల్ ఐసెన్ హోవర్ కింద పనిచేసే అమెరికన్ సైన్యాల సంఖ్యకు ఒక పరిమితిని ఏర్పరిస్తే, ఆయన తనకర్తవ్యాన్ని నెరవేర్చలేకపోతేజనీ, యూరపుకి అమెరికన్ భూసేనలను పంపటం అత్యావసరమనీ అన్నారు.

అమెరికాలో నారపట్టధర

న్యూఢిల్లి, మార్చి 12: అమెరికాలో నారపట్టా ధర 10 గజాలకు 34.5 డాలర్లు ఉన్నదని శ్రీ గుహా ప్రశ్నకు సమాధానంగా కేంద్ర వాణిజ్యశాఖ డిప్యూటి మంత్రి శ్రీ డి. పి. కర్మార్కర్ నేడు పార్లమెంటులో ప్రకటించారు.

క్రిందటి వర్షాకాలంలో అస్సాం, ఉత్తర బెంగాల్ లనుండి అస్సాం రైలు మార్గం మీదుగా కలకత్తాకు 2,78,96,600 పౌండ్లు తేయాకు రవాణా జరిగినట్లు శ్రీ బర్మన్ ప్రశ్నకు సమాధానంగా ఆయన చెప్పారు.

మైసూరు ఎన్నికలు

డిసెంబరులో జరపడానికి వీలేనట

బెంగుళూరు, మార్చి 12: "మైసూరులో ఎన్నికలు జరపడానికి తాత్కాలికంగా తేదీలు నిర్ధారణ అయినవి. వాటి విషయమై ఇండియా ప్రభుత్వంవారి సమ్మతికోసం ప్రయత్నాలు సాగుతున్నాయి." అని మైసూరు కార్మిక-న్యాయమంత్రి యైన కె. టి. భాష్యంగారు ఇవాళ యు. పి. ఐ. వారికి తెలియజేశారు.

ఎన్నికల కమిషనరుగారు బొంబాయిలో చేసిన ప్రకటనను బట్టిచూడగా, ఎన్నికలు ఇదివరలో అనుకొన్నట్లు త్వరలోనే జరుగుతాయని తెలుస్తున్నది. పరిస్థితుల పోకడలను, లక్షణాలను బట్టిచూస్తే ఈ సంస్థానంలో ఎన్నికలు డిసెంబరు మొదట్లో జరుగవచ్చునని తోస్తున్నది.

హైద్రాబాద్ కార్పొరేషన్ ఎన్నిక సన్నాహాలు

హైదరాబాదు, మార్చి 18: హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషనుకు 60 మంది ప్రతినిధులను ఎన్నుకొనే నిమిత్తం 3,75,320 కి పైబడిన వయోజనులు ఈ నెల 29-వ తేదీనాడు పోలింగు స్టేషన్లకు మూగనున్నారు. రెండు రెండున్నర ఫర్లాంగుల కొకటి చొప్పున ఊరంతా పోలింగు స్టేషనులు ఏర్పాటు చేశారు.

మ్యునిసిపల్ ఎన్నికలకై నగరం 38 నియోజక వర్గాలుగా విభజింప బడింది.

సికిందరాబాదు మునిసిపల్ కార్పొరేషను ఎన్నికలకు 70564 మంది వోటర్లు ఉన్నారు. 75 పోలింగు స్టేషన్లు ఎర్పడ్డాయి. నగరం 12 నియోజకవర్గాలుగా విభజింపబడింది. అందులో ఎనిమిది ఇదరు సభ్యులు గలవి; మిగిలిన నాలుగూ, ముగ్గురు సభ్యులు గలవి.

ప్రొద్దుటూరులో బట్టలకుకొటకం

ప్రొద్దుటూరు, మార్చి 11: ఈ పట్టణంలో మిల్లుబట్ట, చేనేతబట్ట దుర్లభంగా ఉన్నది. అన్నిరకాలబట్టలు చాలా హెచ్చు ధరలో ఉన్నవి. దారికినంతెవరకూ మిల్లుబట్టలుముఖ్యముగా, బిన్నీ, పెట్టూరు బట్టల పంపకంలో లోపమే యీపరిస్థితికి కారణమని తెలియుచున్నది. ఇందుకు బోకు, చిల్లర వ్యాపారులు నిశిత విమర్శకు గురియగుచున్నారు.

7 వ తేదీ సాయంకాలం, కె. ఆర్. రెడ్డి అగ్రక్షతిన బహిరంగసభ జరిగినది. మిల్లుబట్టలు, బీదప్రజలకు సవ్యంగా పంపిణీ అయ్యేట్లు చూడవలసినదిగా టెక్‌స్టయిల్ కమిషనర్ గారిని కోరుచూ తీర్మానం చేయడమైనది. (స్వ. వి.)

పెనుకొండలో వస్తువుల ధరలు

పెనుకొండ మార్చి 10: ఇచ్చట గ్రామప్రాంతముల కేమనింగు రద్దు జరిగినప్పటి నుండి ఆహార ధాన్యములు బహిరంగముగా విక్రయమునకు వచ్చుటలేదు. బియ్యము బస్తా 1 కి రు 90/- రాగులు రు 50/- జొన్నలు రు 40/- మొదలు 45/- వరకు పెరిగియున్నవి. ఏరకపు వస్త్రమూ దొరకుటలేదు. ధోవతుల జతరు 16/- నుండి 20/- వరకు పెంచి చాటుగా అమ్ముచున్నారు. ఈ ధరవరల వలన స్థానిక ప్రజలు అమితముగా కష్టపడుచున్నారు. (స్వ వి.)

జిల్లాల పరిపాలన

సభ్యుల విమర్శకు రివెన్యూమంత్రి సమాధానం

డిమాండ్‌కు అసెంబ్లీ ఆమోదం

సోమవారం ఫలహారానంతరం సమావేశమైనప్పుడు జిల్లా పరిపాలన పద్దుమీద చర్చ కొనసాగింది. శ్రీ ఎస్నెల కంటి రాఘవయ్య (నెల్లూరు) జిల్లా పరిపాలన నానాటికి అధ్వాన్నమౌతున్నదనిరి. కలెక్టర్ల హోదాను పెంచి వారిపేరును "అడ్మినిస్ట్రేటరు" అని మార్చవలెను. కేవలం ప్రమోషనుమీద నేగాక కలెక్టర్లను సమర్థతి, చాకచక్యమునుబట్టి ఎంచవలెను. శ్రీ కుద్వా సమక్షములో ఒకసారి కలెక్టరు పంచాయతీ బోర్డు అధ్యక్షుని "నోరు మయ్యి" అనెను. కొంతమంది కలెక్టర్లు ఔచిత్యము తెలియకుండా ప్రవర్తించుచున్నారు. వారిని ప్రభుత్వము మందలించవలెను. ప్రభుత్వమునకు వచ్చే అర్జీలను నేరుగ రివిన్యూ ఇన్‌స్పెక్టరుకు పంపిన కొలహరణము తగ్గును. అర్జీదారులలో అసంతృప్తి వుండదు. కలెక్టర్లు దీనికని, దానికని చిందాలు వసూలుచేయుట మంచిదికాదనిరి.

శ్రీ మొహిద్దీన్‌కుట్టి (మలబార్) మాట్లాడుచు పరిపాలనలో సమర్థత తగ్గుటకు జీతములు తక్కువగ వుండుట ఒక ముఖ్యకారణము, తరువాత విద్యా విధానము ప్రమాణము తగ్గుట ఒకటి. సిబ్బందిని తగ్గించి జీతములు యెక్కువ చెసిన సమర్థత కొంతి యెక్కువ కావచ్చును. మంత్రుల పర్యటనలు ఎక్కువ అవుటకూడ మరొక కారణము. మలబార్‌లో మూడువంతు ముస్లిములు అయినా ఉద్యోగాల్లో 7% కి మించి లేరు. ఈ విషయములో న్యాయము జరుగవలసియున్నది. కాలికట్‌లో రెడియో స్టేషన్‌ను వుంచి, అక్కడి మలబార్ వారికి ఎక్కువ ప్రాధాన్య మిచ్చునట్లు చూడవలెననిరి. పంచాయతీ చట్టము అమలులోనికి వచ్చిన తరువాత గ్రామోద్యోగులకు రివిన్యూ వసూలుపనికూడ వుండదు. అందువలన గ్రామోద్యోగులను రద్దు చేయవలెననిరి.

శ్రీ పీరన్నపడాల్ (ఏజన్సీ) మాట్లాడుచు ఏజన్సీ ప్రాంతములు రాకపోకలు లేక ఒక్క కలెక్టరు ఏజన్సీ అంతనూ పరిపాలించుట కష్టమనిరి. కనుక ఏజన్సీ ప్రాంతములకు ప్రత్యేకముగ ఒక రివిన్యూ డివిజనల్ ఆఫీసరును నియమించవలెనని సూచించిరి. ఏజన్సీలో మలేరియా నిర్మూలనకు ఏర్పాట్లు చేయవలెను. ఏజన్సీ డెవలప్‌మెంటు ఆఫీసరు తయారుచేయు స్కీమును ప్రభుత్వమువారు మంజూరుచేసి అమలు జరుపవలెననిరి.

శ్రీ కళ్ళన్ మాట్లాడుచు రాజకీయ బాధితులకు ఇచ్చే కొద్ది భూమిని వెంటనే ఇచ్చివేయవలెననిరి. కలెక్టర్లు ఈ విషయములో హరిజనులకు రాజకీయబాధితులకు తగాదాలు పెట్టి వ్యవహారము తేలకుండా చేయుచున్నారనిరి.

జనాబ్ జాఫర్ మొహిద్దీన్ సాహెబ్ (అనంతపురం) ఉర్దూలో ప్రసంగిస్తూ చేనేతవారిస్థితి చాల దుర్భరమగా నున్నదని నూలు సప్లయి చేయవలెననిరి. అధికారమువచ్చినా తిన తిండి కట్టుకొనుటకు బట్టకరువు అయిపోయినవనే అభిప్రాయము ప్రజలలో ప్రబలముగ యున్నది. ప్రజలకు, జిల్లాకు అవసరమైన సహాయము చేయవలెననిరి.

శ్రీ గొద్దం సన్యాసిరావుగారు జిల్లా పరిపాలన యే విధంగా బాగుగానో ఓరుగానో ఉంటుందో రాష్ట్రప్రభుత్వ పాలనకూడా దాని మీదనే ఆధారపడి యుంటుంది. కావున జిల్లా అధికారి ఆదర్శ పద్ధతులను సవరించి సక్రమంగా పాలించ గల్గునట్లు ప్రభుత్వం జాగ్రత్తవహించ వలెనని కోరిరి. జిల్లాలలో దరఖాస్తు దారయ్యే హరిజనులకు గాని, యితర కులాలవారికి గాని యిండ్ల వసతులు మున్నగు వాటి విషయమై పనులు తొందరగా జరుగక ఆలస్యమగుచున్నదనియు, రిలిన్యూ మంత్రిగారు యీ ఆలస్యాలకు కారణాలేవో తెలుసుకొని సర్దుబాటు చేయవలెనని ఆశించిరి. జిల్లా ప్రాంతాలలో ప్రజలకు మంచినీటి వసతులు, యిరిగేషనుపనులు యింకా అనేకఅనుకూలమైన పనులు జరుగుచున్నవని చెప్పటమే కాని, ఆచరణలో అవి నిజంగా సక్రమంగా జరుగకున్నవనియు, యీ విషయములయందు ప్రభుత్వము శ్రద్ధవహించ వలెననియు కోరిరి.

గ్రామోద్యోగుల స్థితిని అభివృద్ధి పరచవలెననికూడా విన్నవించిరి.

శ్రీ కన్నయ్యప్పగారు ప్రభుత్వోద్యోగులు ప్రజాప్రభుత్వ సిద్ధాంతముల ననుసరించి సక్రమముగానడుచుకోవడం లేదనియు, వారి వైఖరిని సరిదిద్దుట అవశ్యకమనియు పలికిరి. కాంగ్రెస్ త్యాగులకు పట్టాగా యివ్వబడే స్థలములు చాలా సందర్భములో సాగుకు పనికిరాకుండా నుండునని యున్నవనియు, యీ విషయమును గమనించి వారికి మంచిభూమి లివ్వవలెనని విన్నవించిరి.

శ్రీ భూపతిరాజు సత్యనారాయణ రాజుగారు జిల్లాలలో నిజంగా కష్టపడి మనస్సాక్షితో పని చేసేవారికి సరిగా ప్రమోషన్ దొరకున్నదనియు, యేవో యితరకారణాల వల్ల యీ ఉద్యోగాల పెంపకం జరుగకుండా చూచి న్యాయంగా ప్రమోషన్లు ఒసగవలెననిరి. చిన్న ఉద్యోగులు తమ పనుల నిమిత్తం పర్యటనములు చేయునపుడు వారు చాలా కష్టములకు లోనైతిమ విధ్యుక్త కార్యములను నిర్వహించుచున్నారనియు, వారికి అవసరమైన బత్తా మొదలగు సౌకర్యములిచ్చి ప్రోత్సాహ మొసగుట ఆవశ్యకమనియు కోరిరి.

శ్రీ పట్టాభిరామన్‌గారు జిల్లాలలో ధాన్య సేకరణ రేషనింగ్ తొలగిన తరువాతకూడా జిల్లా తాలూకా ఫీర్కాసప్లయి ఆఫీసరు మొదలగు ఉద్యోగులను ప్రభుత్వమువారు ఎత్తివేయకున్నారనియు, వారు పనిలేక అనవసరమైన విధులలో ప్రజలను బాధించు పనులే చేస్తున్నారనియు నుడివిరి.

శ్రీ బి. పెరుమాళు నాయుడుగారు శిష్టులు తగ్గింపు చట్టంప్రకారం తగ్గించిన శిష్టులు చేరువ ప్రాంతాలలోనేటంతో పరిసమానంగా తగ్గించియుండిన బాగుండుననిరి. శిష్టురిమిషను విషయమున హైకోర్టు తీర్పుల ననుసరించి విధిగా జరిపించుట మంచిదిగాని, ఉద్యోగులు యిష్టా యిష్టానికి విడుదుట మంచిది కాదనిరి.

'ఉత్తర ఐర్లెండును బ్రిటన్ ఖాళీ చేయాలి'

బోస్టన్ (మసాచుసెట్స్, అమెరికా), మార్చి 11: "174 సంవత్సరాల కిందట బ్రిటన్ బోస్టన్ నగరాన్ని వదలివెళ్లినట్లే ఇప్పుడు ఉత్తర ఐర్లెండును విడిచి వెళ్లగలదని ఆశిస్తున్నాను." అని బర్ విదేశాంగమంత్రి సీన్ మక్‌బ్రైడ్ నే డిక్కడ ఐరిష్‌క్లబ్ సమావేశంలో మాట్లాడుతూ అన్నారు.

"ఐర్లెండ్ విభజన లేకుండా ఉన్నట్లయితే ఈ పాటికి మేము అట్లాంటికే ఒప్పందంలో చేరి ఉండేవాళ్లం. ఉన్న పళాన చేరటమంటే ఉత్తర ఐర్లండ్‌పై బ్రిటిష్ ఆక్రమణను అంగీకరించటమే అవుతుంది. ప్రస్తుత ప్రపంచ పరిస్థితులలో ఐరిష్ ప్రజలలో అత్యధిక సంఖ్యాకుల ఇష్టానికి వ్యతిరేకంగా ఉత్తర ఐర్లెండ్ ఆక్రమణ నిలవదు." అని ఆయన ఉద్ఘాటించారు.

మేజస్టీటు కోర్టులసంఖ్య తగ్గించరాదు. ఒంగోలును ప్రత్యేకజిల్లాగా యేర్పాటు చేయాలని కోరిరి. కందుకూరు డివిజను, ఒంగోలు, వినుకొండ, మార్కాపురం, కంభం కలిపినచో 6000 చ. మైళ్ల జిల్లా యేర్పరచిన పరిపాలన సౌకర్యముగనుండును. ఆరంబాకంనుండి టంగుటూరువరకు 8 లైన్లరూరు చాలా పెద్దదయి పోయినదనిరి.

అన్నామలై పిళ్లైగారు, రాజకీయ ఖైదీలకు భూము లిస్తానని చెప్పి రెండేళ్లయి తిప్పుతున్నారుగాని, యిప్పటి కింకా చాలమందికి యివ్వకుండా వున్నారని, అందువే దేశభక్తులు ప్రభుత్వాన్ని నిందించు కొంటున్నారనిరి. ఆర్. నటేశనుగారు ప్రసంగించిన పిదప మంత్రి సీతారామరెడ్డిగారు చర్చకు బదులుచెప్పిరి.

రివిన్యూమంత్రి సమాధానం

ఘనూరు 20 మంది సభ్యులు ఈ పద్దుమీద ప్రసంగించిరి. పలువురు పలు రకములుగ జిల్లా పాలనను విమర్శించిరి. ఈ విమర్శల అంతరార్థమేమన జిల్లా పాలనను శుద్ధి చేయవలెనను ఆదుర్దాయే. కలాంసాహెబ్ మంత్రులు తమతమ జిల్లాలను బాగుచేసుకుంటున్నారనిరి. నిజము చెప్పాలంటే నాకు గాని, చంద్రమౌళికిగాని తెలియకుండా జిల్లాలలో అనేకపనులు జరుగుచున్నవి. మేము కూడ జిల్లాకు ప్రాతినిధ్యము వహించుచున్నాము గాన జిల్లా యెడల అభిమానము చూపినా, ఏమి జరుగుచున్నదో తెలుసుకున్నా తప్పేమీలేదు. ఆయనగారే కులాల వారీ మంత్రులను నియమించ వలెనని ఒక వింతసూచనచేసిరి. ఆయనగారు కుల తత్వమును వదిలించుకోలేకుండా యున్నారు. కొమర్లవానికి అంతాపచ్చగ కనిపించునట్లు సలాంసాహెబ్‌కు అంతటా కులతత్వమే కనబడుచున్నది. ఆయనగారు ఈ దృక్పథమును మార్చుకుంటే అంతా క్షేమమనిరి.

గ్రామోద్యోగుల గురించి చెప్పుచు వీరిని సగౌరవముగ చూడవలెనని ఉద్యోగులకు పుత్తర్వులు ఇవ్వబడినవనిరి. గ్రామోద్యోగులు వారి సస్థానములలో ఇతర వృత్తివ్యాపారములు చేసుకొనవచ్చును. గ్రామోద్యోగులకు రూపాయితీసు పెంచిన సం॥మునకు రు 12 లక్షలు కావలసివుంటుంది. ఈ విషయము గురించి ఎట్లా ఏమార్పులు చేసిన మంచిదో భూమి సంస్కరణల సంఘమువారు పరిశీలించుచున్నారు. రాజకీయ బాధితులకు భూములు ఇచ్చుట చాల కష్టముగనున్నది. భూములు ఇచ్చుటలో ఆలస్యము జరుగుచున్నందుకు చాలమందిలో తీవ్ర అసంతృప్తి యున్నది. నేను స్వయముగ చాలకేసులు పరిశీలించాను. చాలచిక్కులువున్నవి. ఇన్నిచిక్కులతో కూడ 9 జేల మందికి భూములు ఇచ్చుట అయింది. ఖాళీగవున్న భూములను చూచి రాజకీయబాధితులకు మంజూరు చేయవలెనని కలెక్టర్లకు వుత్తర్వులు జారీచేయబడెను. ఈ విషయములో కలెక్టర్లతో సహకరించవలసిందని రాజకీయబాధితులకు విజ్ఞప్తి చేయుచున్నాను. కలెక్టర్ల సమర్థత తగ్గిపోయిందని కొందరు విమర్శించిరి. ఐ. ఎ. యస్. వారికి పూర్వపు ఐ. సి. యస్. ఉద్యోగులకు ఇచ్చుచుండిన ట్రయినింగు ఇచ్చుటయే గాక అదినముగ కార్మికశాఖ్యుదయ కార్యక్రమము మొదలగునవి కూడ చేర్చబడెను. కలెక్టర్లు హోదాకు తగినట్లుగ వుండవలెననే ఉద్దేశ్యము. జీతము పెంచే విషయమై ఇండియా ప్రభుత్వమువారితో వుత్తర ప్రత్యుత్తరములు జరిపినాము. దానినిబట్టి ఈ ప్రభుత్వమువారి ఆదుర్దా వ్యక్తమౌతుంది. కాలికట్ రేడియో స్టేషన్ గురించి అవసరమైన చర్య తీసుకొనగలము. రాయలసీమను అభివృద్ధి సంఘమునకు సర్వసహాయము లభించగలదు. ఇతర డిమాండులలో సభ్యులు మంత్రిని అభినందించితే ఈ డిమాండులో మంత్రిగారు ఆత్మస్తుతితో ప్రారంభించిరనిరి. మంచిపని చేసినప్పుడు ఆత్మస్తుతి చేసుకున్నా తప్పులేదు.

ఇండియా ప్రభుత్వమువారి అభిప్రాయములకు అనుగుణముగ రాష్ట్రప్రభుత్వ సస్యాభివృద్ధి కార్యక్రమమును సంస్కరించవలసి వుంటుంది. ఈసందర్భమున నేటి సాయంత్రము ఇండియాప్రభుత్వ ఉద్యోగితో సంప్రదింపులు జరుగనున్నవి. న్యాయకార్యశాఖ విభజనక్రింద సెమన్సుజడ్జికి జిల్లా మాజిస్ట్రీటు అధికారములు ఇచ్చుటకు వీలులేదు. ఇందుకు అనేక చట్టములను సంస్కరించవలసి వుంటుంది. మొహిద్దీన్‌కుట్టి ఉద్యోగాల్లో ఆడవాళ్లు చేరినతరువాత పనితనము తగ్గిపోయిందన్నారు. అది వారి అభిప్రాయమేమోగాని నేను దానికి అంగీకరించను. సమర్థత తగ్గకపోగా ఆడవాళ్ల నియామకమువల్ల ఉద్యోగులలో పోటీపెరుగి ఎక్కువ అయిందనిరి. మంత్రుల నిరంతర పర్యటనల పరిపాలన పాడవుటకు ఒక కారణమనిరి. మంత్రులకు జిల్లాలలో తిరగాలని ఏమీ అదుర్దాలేదు. మాఊరికి రావాలంటే మాఊరికి రావాలని ప్రతిరోజూ ఇంటివద్దకువచ్చి కూర్చుంటారు. అందువల్ల వెళ్లకతప్పదు. ఎవైనా పనిలేనిదే అనవసరముగ మంత్రులు పర్యటనలు చేయరు. ఖర్చు తగ్గించవలసిన రోజుల్లో కొత్త జిల్లాలను సృష్టించుటకు వీలులేదని చెప్పుచు కొత్త తీర్మానమును ఉపసంహరించుకొనవలెనని కోరిరి.

కొత్త తీర్మానము ఉపసంహరించుకోగా సభవారు జిల్లాపరిపాలన పద్దును మంజూరుచేసిరి. అంతటితో సభ మర్నాటి ఉదయంవరకు వాయిదాపడెను.

'బీహారు జమీందారీల రద్దుచట్టం రాజ్యాంగ విరుద్ధం'

పాట్నాహైకోర్టు తీర్పు

పాట్నా, మార్చి 12: భారతిరాజ్యాంగ చట్టంలోని 14 వ నిబంధనకు విరుద్ధమైన కారణంచేత 1950 బీహారు భూమి సంస్కరణల చట్టం చెల్లనేరదని బీహారుహైకోర్టు ఫెడరల్ బెంచి నేడు తీర్పుచెప్పింది. రాష్ట్రంలోని జమీందారీల రద్దుచేసేనిమిత్తమై యీ చట్టం చేయడమైనది. ఈ తీర్పుచెప్పిన ఫెడరల్ బెంచిలో న్యాయమూర్తులు షీరర్, ర్యూబెన్, దాస్‌లు ఉన్నారు.

"బేహారులో అమలులోఉన్న చట్టాలనుండి పౌరులందరికి సమానమైన రక్షణకల్పించాలని, ఏపౌరుని విషయంలో కాని వివక్షతచూపరా"దని 14 వ ఆర్టికల్ విధిస్తున్నది.

బీహారు భూమిసంస్కరణలచట్టం రాజ్యాంగ చట్టానికి విరుద్ధమైనకారణంచేత చెల్లనేరదని ప్రకటించాలని కోరుతూ దర్భాంగమహారాజాధిరాజా, ఇతర జమీందారులు పెట్టుకొన్

కాని-

మీరు బర్మా-షెల్లును తప్పక నమ్మవచ్చును

83Y-2031G

దక్షిణాఫ్రికా భారతీయ సమస్య

మలాన్ వితండవాదానకు హోలక్ జవాబు

కరాచీ, మార్చి 11: ద. ఆఫ్రికా భారత సమస్య తమ దేశ ఆంతరంగిక సమస్యయని, ఈ సమస్యతో ఐక్యరాజ్యసమితికి ఎట్టి ప్రమేయము లేదని డా॥ మలాన్ గావించుచున్న వాదమును శ్రీ ఎస్. ఎస్. ఎల్. పోలక్ గారు, ద. ఆఫ్రికాలో గాంధిమహాత్మునితో సన్నిహితముగా కలిసి పనిచేసినవారు నిరాకరించిరి.

భారతీయులయెడల ద. ఆఫ్రికా అవలంబించుచున్న వైఖరిని విచారించుటకు భారత దేశము, పాకిస్థాను, ద. ఆఫ్రికా రాయబేబిలు సభ జరుపవలెనని సమితి గావించి యుండిన తీర్మానమును ద. ఆఫ్రికా నిరాకరించెనను వార్తను పురస్కరించుకొని పోలక్ గారు యిట్లు చెప్పిరి:

"డా॥మలాన్ చెప్పుదానినిబట్టి చూచినను ఈసమస్య కేవలము ద. ఆఫ్రికాయొక్క ఆంతరంగిక సమస్య కాజాలదు. ఎందువల్లనగా ఈసమస్యపై భారతదేశమునకు ప్రమేయము కలదని 1927 సం॥ములో డా॥ మలాన్ అంగీకరించి, భారత ప్రతినిధులతో చేసికొన్న కేప్‌టౌను ఒడంబడికలో సంతకము చేసియుండెను. అనేక దశాబ్దములనుండి ద. ఆఫ్రికా అవలంబించుండిన విధానమును డా॥ మలాన్ తీవ్రరూపమున అమలుచేయుచున్నాడు. ఇది కేవలము ఆంతరంగికసమస్య యనుచున్నాడు. కాని అది ఆంతరంగికసమస్య కాదు. తెల్లవారి ఆధిక్యత, శ్వేతేతరుల స్థిరహైన్యము ఏ నిమిషమునుండి ఈ విధానమునకు ఆధారభూతమైనదో ఆ నిముషమునుండి యిది ఆంతరంగిక సమస్యకాకుండా పోయినది. జనరలు స్మట్సు 1924 సం॥ములోనే తనదేశస్థులను హెచ్చరించెను. అప్పుడు శాసనసభలయెదుట నున్న జాతివిచక్షణబిల్లునుశాసనముచేసినఎడల మహాసర్థము కలుగునని ఆయనచెప్పెను. ఈ శాసనమును గడ్డివామిదగ్గరపెట్టిన కొగడాతో ఆయన పోల్చెను. ద. ఆఫ్రికా శ్వేతముఖులపై ఆఫ్రికన్‌లకు, ఆసియావారికి ద్వేషము హెచ్చునని ఆయన చెప్పెను. ద. ఆఫ్రికా భారతీయులలో 100 కి 90 మంది ద. ఆఫ్రికాలో పుట్టినవారే. కాని వీరికి పౌరస్వత్వహక్కులు లేవు. వారు తక్కువవారుగా చూడబడుచున్నారు. కనుక యీ సమస్యతో భారతదేశమునకును పాకిస్థానుకును ప్రమేయము కలదు."

శ్రీ పోలక్ గారివయస్సు 68. 1904 సం॥ నుండి 1914 సం॥ము వరకు ఈయన ద. ఆఫ్రికాలో గాంధి మహాత్మునితో కలిసి పని చేసెను. గత సంవత్సరాంతమున వీరు మద్రాసులో జరిగిన దివ్యజ్ఞాన శాఖకుగాను భారతదేశము వచ్చియుండిరి. అప్పటి నుండి వీరు భారత దేశములోను పాకిస్తానులోను పర్యటించుచున్నారు. రేపు ఆయన బొంబాయి వెళ్ళి ఇప్పటి నుండి ఇంగ్లండుకు వెళ్ళును.

హిందూ మహాసభ విధానము

రాజాజీకి డా॥ ఖరే సమాధానము

నాగపూరు, మార్చి 11: పార్లమెంటులో శ్రీ సి. రాజగోపాలాచారిగారు గావించియుండిన ప్రకటనకు సమాధానముగా హిందూ మహాసభాధ్యక్షుడగు డా॥ ఖరేగారు నేడొక ప్రకటన గావించుచు అన్ని మతముల వారి యెడలను న్యాయముగాను, ధర్మముగాను ప్రవర్తించుట, ఎవ్వరిపైనను అభిమానము చూపకుండుట హిందూమహాసభ వారి విధానమనుచున్నారు. కాంగ్రెస్‌వారు ముస్లిముల యెడల అభిమానము చూపుచున్నారని, ఇందువల్ల హిందువులకు నష్టము కలుగుచున్నదని డా॥ ఖరేగారు ఆరోపణ గావించుచున్నారు. హిందూసభ వారి విధానము రాజ్యాంగ విధానమునకు అనుగుణమని, కాంగ్రెస్ విధానము రాజ్యాంగ విధానమునకు విరుద్ధమని చెప్పుచున్నారు. మహాసభవారు ప్రజల నెప్పుడు మోసపుచ్చలేదనుచున్నారు. 'మతకారణములవల్ల విచక్షణ చూపుట హిందూమహాసభ విధానము కాదని రాజకీయ కారణముల వల్ల ఎవ్వరి విషయమున నైనను విచక్షణ చూపు టవసరమైన యెడల హిందూసభవారు వెనుదీయరని చెప్పుచున్నారు. కాంగ్రెస్ వారు ప్రజలను ఆశలతో వంచించక పోయిన యెడలను స్వేచ్ఛగా వోటు చేయనిచ్చినను ఆచారిగారన్నట్లు శాసన సభలన్నియు హిందూమహాసభ సభ్యులతో నిండియుండు ననుచున్నారు.

వింధ్యప్రదేశ్ మాజీమంత్రికి మూడేండ్ల కఠినశిక్ష

జబ్బల్పూరు, మార్చి 11: కోర్టత్ ఎస్టేట్ పెత్తందారూ, వింధ్యప్రదేశ్ మాజీ వాణిజ్య మంత్రి అయిన రాజా శివబహదూరు సింగుగారికి రేవాలో వింధ్యప్రదేశ్ జుడిషియల్ కమిషనరు హెచ్. ఆర్. కృష్ణక్‌గారు నిన్నటిదినం మూడేండ్ల కఠినశిక్షా, మూడు వేల రూపాయల జరిమానా కూడా విధించారు. సింగుగారి విడుదలపైన ప్రభుత్వం చేసుకొన్న అప్పీలు పర్యవసానమిది.

1949 ఏప్రిలులో పన్నాడైమెండు సిండికేటుకు ఒక మైనింగు లైసెన్సు మంజూరు చేయించడంలో 25 వేలు లంచం తిన్న ఒక కేసులో రాజా శివబహదూరు సింగుగారు కూడా పాత్రవహించారు. కాని, రేవాలోని ఒక స్పెషల్ మాజిస్ట్రేటు అప్పట్లో ఈయన్ను విడిచిపుచ్చాడు.

యూరప్ కౌన్సిలు: పశ్చిమ జర్మనీ అభ్యర్థన

స్ట్రాస్‌బర్గ్, మార్చి 11: యూరప్ కౌన్సిలులో తనకు సంపూర్ణ సభ్యత్వం ఇప్పించవలసిందని పశ్చిమజర్మనీ రిపబ్లిక్ అధికారరీత్యా విజ్ఞప్తిచేసింది. పశ్చిమజర్మనీకి ప్రస్తుతం కౌన్సిలులో అసోసియేటెడ్ సభ్యత్వం మాత్రమే వుంది.

క్రీడారంగం

హైద్రాబాద్ బాడ్మింటన్ ఫైనల్

హైద్రాబాద్, మార్చి 12: సెంట్రల్ బాడ్మింటన్ సంఘంవారు నడుపుతున్న బాడ్మింటన్ టూర్నమెంటులో 5 గురి ఆట ఫైనల్సు నందు నేడు వరంగల్ ఎ. ఎస్. ఎం. క్లబ్బు జట్టు విజయ మందెను. ఈజట్టులో పిచ్చయ్య వీరాస్వామి షెట్టియార్ మంచి నైపుణ్యం ప్రదర్శించిరి. ఎల్. ఎన్. గుప్తగారు బహుమతులు పంచిపెట్టిరి.

రంజీ ట్రాఫీ సెమీఫైనల్సులో గుజరాత్ జట్టుగెలుపు

అహమ్మదాబాద్ మార్చి 12: రంజీట్రాఫీ క్రికెటు టూర్నమెంటు సెమీఫైనల్సు గుజరాత్ జట్టునకు, సైన్యం జట్టునకు జరిగిన ఆటయందు గుజరాత్ జట్టుకు ఇన్నింగ్సు విజయం లభించెను. గుజరాత్ జట్టు మొదటి ఇన్నింగ్సులో 429 పరుగులు చేసెను. సైన్యం జట్టు మొదటి ఇన్నింగ్సులో 134, రెండవ ఇన్నింగ్సులో 129 పరుగులు చేసెను. గుజరాత్ జట్టులోని జానూపటేల్ ఆట మొత్తం మీద 81 పరుగులకు 13 వికెట్లు తీసుకొనెను.

ప్రపంచ టేబుల్ టెన్నిస్ ఛాంపియన్ షిప్పు

వియన్నా, మార్చి 11: ప్రపంచ టేబుల్ టెన్నిస్ ఛాంపియన్ షిప్పులో పురుషుల సింగిల్సు టైటిలు లీచ్ (ఇంగ్లండు) గెలుపొందెను. స్త్రీలు సింగిల్సు టైటిలు లో మిసెస్ రోజేనా (రుమేనియా) గెలుపొందెను. పురుషులు డబుల్సు టైటిలులో బి. వానా, ఆండ్రేడిన్ (జెకోస్లవేకియా) గెలుపొందిరి. స్త్రీలు డబుల్సు టైటిలులో మిస్ రోజలిండ్, మిస్ డయానాగో (ఇంగ్లండు) గెలుపొందిరి. మిక్స్‌డ్ డబుల్సు టైటిలులో వానా, మిసెస్ రోజెనులు గెలుపొందిరి.

నీగ్రోయువకుని మరణ శిక్ష నిలుపు చేయించడానికి ప్రయత్నాలు

వాషింగ్టన్, మార్చి 12: ఒక తెల్ల స్త్రీని చెరిచినట్లు ఆరోపించబడి మరణ శిక్ష విధించబడ్డ విల్లీ మెఫీ అనే నీగ్రో కుర్రవాడిని రక్షించటానికి ప్రపంచం అంతటా ఆందోళన జరుగుతున్నది.

మెఫీని మార్చి 20 తేదీన ఎలక్ట్రిక్ కరెంట్‌ను శరీరంలో నుంచి పంపించి మరణశిక్ష అమలు జరపాలని నిశ్చయించబడ్డది. అతడు ఆ నేరం జరిపినట్లు నిర్ణయం॥ లకింద అరెస్టుచేయబడి అప్పటినుంచీ జైలులోఉన్నాడు. చెరిచినట్లు చెప్పబడ్డ తెల్ల స్త్రీ అతడే తన్ను చెరిచినవాడని గట్టిగా చెప్పలేకపోయింది. ఆసంఘటన జరిగినట్లు చెప్పబడిన సమయంలో, ఆప్రదేశానికి 30 మైళ్లు దూరంలో ఒకచోట, మెఫీ పోలీసుల నిర్బంధంలో ఉన్నాడు. అయినప్పటికీ మరణదండన విధించబడ్డది.

ఈ శిక్షకు నిరసన తెలుపుతూ 11 రెడ్ యూనియన్‌లు ఆస్ట్రేలియానుంచి కేబుళ్ళను పంపినవి. ఓప్రాం ఎలక్ట్రిక్ ఫాక్టరీ (హామర్ స్మిత్, లండన్,) కార్మికులు 52 మంది లండన్‌లోఉన్న అమెరికన్ రాయబారి కార్యాలయానికి తమ నిరసన తెలుపుతూ తంతివార్తను పంపారు.

మెఫీ తరఫున వాదన నడిపించి అతనికి సాయపడ్డ అమెరికన్ పౌరహక్కుల కాంగ్రెస్ ప్రెసిడెంట్ ట్రూమన్‌కి తన నిరసనను వెల్లడించింది.

న్యూయార్కు నగరంలో నీగ్రోపేట అయిన హార్లెంలో శిక్షనునిరసిస్తూ బ్రహ్మాండమయిన ప్రదర్శన జరిగింది. రోడ్ ద్వీపంలో ఉన్న ప్రావిడెన్స్ అనే చోట, వేలకొద్ది ప్రజలు సమావేశమై మెఫీ భార్య రోజలీ తన భర్త నిర్దోషిత్వాన్ని చాటుతుండగా విన్నారు.

ఫ్రెండ్స్ సొసైటీ, అనేక చర్చి సంఘాలు ఈ ఉద్యమంలోచేరి సమర్థిస్తున్నవి. అమెరికన్ లేబర్ పార్టీ న్యూయార్కులో సమావేశాలను జరుపుతున్నది.

ఫ్రాన్సులో కొత్త ఎన్నికలు జరపాలని డీగాల్

ఫ్రెంచి ప్రభుత్వ రక్షణ సన్నాహాలపై నిశిత విమర్శ

పారిస్, మార్చి 11: "ఈవీడాది నవంబరు నెలలో ఫ్రాన్సులో కొత్త ఎన్నికలు జరుపకుండా, ఇప్పటి పార్లమెంటు కాలపరిమితిని పొడిగించడానికి ప్రయత్నిస్తే అంతర్యుద్ధం సంభవిస్తుం"దని జనరల్ షార్లెస్ డీగాల్ ఈరోజున హెచ్చరించారు.

తన పక్షానికి చెందిన 1,000 మంది ప్రతినిధుల సమావేశంలో ప్రసంగిస్తూ ఆయన ఇంకా ఇలా చెప్పాడు:- "కొత్త ఎన్నికలు జరిపితే మిశ్రమపక్షాల ప్రభుత్వమే తమకు కావాలో లేక కమ్యూనిస్టుల ప్రభుత్వమే వాంఛనీయమో ప్రజలు నిర్ణయించుకోవగలరు. కాని, దేశమంతా గాలిస్టు ఉద్యమాన్నే బలపరుస్తున్నది.

"దేశంలోని ప్రస్తుత సాంఘిక, ఆర్థికవ్యవస్థల స్వరూపం బాగులేదు. కార్మికవర్గాల వారిని జాతీయరంగంలో తిరిగి ప్రవేశపెట్టాలి. అట్లాంటిక్ సంధి అవసరమే అయినా, ఫ్రాన్సుపై దండయాత్ర జరిగే పక్షంలో మనదేశ రక్షణ బాధ్యత ఎవరిపై ఉండేది ఎవరికి తెలియదు. మొరాక్కో, ఫ్రెంచి, ఉత్తరాఫ్రికాలను ఈ సంస్థలో చేర్చుకొనలేదు. ఫ్రాన్సుతో ఒడంబడికలు జరుపుకొనకుండానే విదేశాలు ఆప్రాంతాలలో సైనికకేంద్రాలు నెలకొల్పుతున్నవి. యుద్ధం సంభవిస్తే దేశంలో భద్రత కాపాడే అధికారం విదేశీయులకు ఉంటుంది".

లండన్‌లో ఇటలీ ప్రధాని

లండన్, మార్చి 12: ఇటలీ ప్రధాని డీగాస్పెరీ, విదేశాంగమంత్రి స్ఫోర్జా నేడిక్కడికి చేరుకున్నారు. రేపు వారు బ్రిటిష్ ప్రధాని భవనంలో బ్రిటిష్‌ప్రధానినీ, విదేశాంగమంత్రినీ కలుసుకుని సంప్రతింపులు జరుపుతారు.

గోవా భవిష్యత్తు

ఇండియాలో చేరక తప్పదని నెహ్రూ

'పోర్చుగీస్ వలస చట్టు సవరణలు నామమాత్రమైనవే'

న్యూఢిల్లీ, మార్చి 12: "గోవా విషయమై 'వలస చట్టం'లో పోర్చుగీస్ ప్రభుత్వంచేయదలపెట్టిన మార్పులు కేవలం మార్పు జరుగుతున్నట్లు కనిపించాలని మాత్రమే ఉద్దేశించబడినవి. వాస్తవంగా నాటివల్ల ఎటువంటి మార్పు ఉండదు" అని భారత ప్రధాని పండిత నెహ్రూ నేడు పార్లమెంటులో ఎస్. వి. నాయక్ గారడిగిన ప్రశ్నకు జవాబిస్తూ స్పష్టపరిచారు.

"పోర్చుగీస్ ప్రభుత్వం వలస శాసనంలో కొన్ని చేర్పులను మార్పులని మాత్రమే ప్రతిపాదించినది. ఇప్పటి పరకూ 'వలస' సామ్రాజ్యం అని పిలవబడుతున్నది. ఇక నుంచీ ఖండాంతర సామ్రాజ్యం అవుతుంది. వలస రాష్ట్రం అన్నదానికి బదులుగా ఖండాంతర రాష్ట్రం అని వాడబడుతుంది. వలస ప్రాంతాలకు పరిమితంగా స్థానిక స్వపరిపాలన ఇవ్వటానికి ప్రతిపాదించబడ్డది కాని కంట్రోలు, పర్యవేక్షణ అధికారాలు ఛాలావరకు పోర్చుగీస్ ప్రభుత్వం చేతిలో నేఉండగలవు.

తూర్పు దేశాలమీద పోర్చుగీస్ నాగరికత నైతిక ప్రభావాల లాభలేమిటో గోవా ప్రజలకు కావలసినంత అనుభవం ఉన్నది. అందువల్ల వారిప్పుడు మార్పును కోరటంలో ఆశ్చర్యంలేదు. ఏది ఎట్లా ఉన్నప్పటికీ, భారత జాతీయ నిర్మాణం, భారత దేశానికి స్వాతంత్ర్యం తీసుకు నివచ్చిన చారిత్రిక పరిణామాలను పట్టియింకా వలస, పాలనలో ఉన్న భారతప్రాంతాలు స్వాతంత్ర్యం పొందవలసి ఉన్నది. కేవలం మాట మార్పులు, శాసనాలవల్ల ఎటువంటి ప్రయోజనమూ ఉండదు. భారత ప్రభుత్వం ఈవిషయంలో తాను అనేక సార్లు స్పష్టపరచివున్న వైఖరినే అనుసరిస్తుంది" అని పండిత నెహ్రూ వివరించారు.

ఇండియా సరిహద్దును చైనా ఉల్లంఘించలేదు

పార్లమెంటులో కేస్కరు విస్పష్ట ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 12: చైనా సైన్యాలు ఇండియా ఈ శాన్య సరిహద్దు నుల్లంఘించలేదని కేంద్రప్రభుత్వ విదేశాంగ శాఖ డెప్యూటి మంత్రి డాక్టర్ బి. వి. కేస్కర్ ఈ రోజున పార్లమెంటులో చెప్పారు.

క్రిందటి నెలలో కొన్ని అనుబంధ ప్రశ్నలకు తానిచ్చిన సమాధానాలను వివరిస్తూ ఆయన ఇలా ప్రకటించారు:- "రిమానగరం ఇండియాలోలేదు. చైనా సైన్యాలు ఇండియా సరిహద్దును ఉల్లంఘించలేదు. ఒక్క చైనా సైనికుడు మాత్రం పొరపాటున ఇండియాలో ప్రవేశించాడు."

చక్కెర ఫ్యాక్టరీలలో అధికోత్పత్తి

స్వేచ్ఛా వ్యాపారమునకు ప్రభుత్వానుమతి

ఢిల్లీ, మార్చి 10: ఇండియా ప్రభుత్వపు ఆహారశాఖమంత్రి నేడు యీ క్రిందిరీతిగా ఒక ప్రకటనచేసెను.

చక్కెరమిల్లులు తమ నిర్ణీత పరిమితికి మించిన చక్కెరను ఉత్పత్తి చేయుచున్నవి. ఆ రీతిగా అధికంగా ఉత్పత్తి చేయబడుచున్న సరకులోని ఎక్కువభాగమును ఉత్పత్తిదారులు తమకు యిష్టమైనవారికి మార్కెట్టులో అమ్ముకొనుటకు అనుమతి యివ్వబడును. ఆ రీతిగా అధికంగా ఉత్పత్తియైన చక్కెరలో కొంతభాగ గవర్నమెంటు తీసికొని నిల్వచేసెదరు. చక్కెర కంట్రోలు ప్రకారము చేయవలసిన శేషను సరఫరాకుగాను ఒక సంవత్సరమునకు సరిపోయిన సరకు అనగా 10 లక్షల టన్నుల చక్కెరను నిల్వ చేయవలసియున్నది. ఆ రీతిగా నిల్వ చేయవలసిన సరకునకుగాను అధికోత్పత్తిలో కొంతభాగము గవర్నమెంటు తీసికొనెదరు. ఏ ఫ్యాక్టరీనుంచి ఎంతసరకును స్వేచ్ఛగా అమ్ముకొనవచ్చునో అట్టి సరకు పరిమితి అప్పుడప్పుడూ ఆయా ఫ్యాక్టరీలకు నిర్ణయింపబడును.

ఉత్తర ప్రదేశంలోని సాహ్రాయిచ్ చక్కెర మిల్లును మార్చి 21 తేదీకి మద్రాసుకు మార్చుటకు ఉత్తర ప్రదేశగవర్నమెంటు యిచ్చిన అనుమతిని రద్దుచేయవలె ననియు అవిధంగా రద్దుచేయని యెడల మార్చి 22 తేదీ నుండియు నిరాహారదీక్ష వహించెదననియు భారతదేశ చక్కెర మిల్లుల కార్మిక సమితి ప్రధాన కార్యదర్శియగు కాశీనాథ పాండేగారు ఉత్తర ప్రదేశ కార్మికశాఖా మంత్రికి ఉత్తరము వ్రాసిరి. ఇచటి చక్కెరమిల్లులు ఇతర ప్రాంతములకు మార్చవలసిన అగత్యము లేకుండా ఇచటిమిల్లులకు సమృద్ధిగా చెఱకును పండించుటకు కావలసినసాధనోపాయములను అన్వేషించుటకై ఒక కమిటిని నియమించవలెనని కూడా కోరిరి.

కలకత్తాకు దలైలామా తల్లి ప్రయాణం

ఖట్మాండు, మార్చి 12: చైనాసైన్యాలు టిబెట్టులో ప్రవేశించి చాలా రోజులైనా అవి యింకా లాసాకు చాలా దూరంలోనే వున్నాయనీ, టిబెట్టులో ప్రజాజీవితంప్రశాంతంగా గడిచిపోతున్నదనీ, దలైలామా తల్లి గ్యాయుకు ఛెమన్ ఈవేళ చెప్పింది.

"ప్రపంచ సంగ్రామం రాకూడదని నేను అనుదినమూ బుద్ధుణ్ణి ప్రార్థిస్తున్నాను."

ఆమె ఈవేళ మహాబోధిని సందర్శించినది. సపరివారంగా ఈమె మార్చి 15 వ తేదీన కలకత్తాకు బయలుదేరుతుంది.

రేడియో

మార్చి 15 గురువారం

విజయవాడ

ఉ 7 తెలుగున వా॥ 7-15 సంగీత శిక్షణ 7-30 సుబ్రహ్మణ్యస్వామి రీడిగుల శ్రీధరణ జాబూరి అయుంధతీదేవి 8 ఆంగ్లమున వా॥ 8-15 విజయవాడ రేడియో ఆర్కెస్ట్రా.

మ 1 చిత్రవాణి (రి) బ్రోచెవారెవరురా. సుబ్రమణ్యంగారి కథ. గృహప్రవేశం, వీరిరం, కృష్ణప్రేమ, కాలం, బడి బహన్. కాజల్. పహరేలవ్ 1-30 ఆంగ్లమున వా॥ 1-40 విజయవాడ రేడియో ఆర్కెస్ట్రా 4 వార్త సంగీతం (రి) ధనమ్మాళ్ పిణ టి. చౌడయ్య వయొలిన్.

సా 5-30 డి సూర్యప్రభ వయులిన్ 6 ఆంగ్లమున వా॥ 6-10 హిందీలో వా॥ 6-20 స్థానిక ప్రకటనలు వాతావరణము 6-30 గ్రామస్థుల కార్యక్రమం వ్యవసాయగోష్ఠి ఏ దేశమేగినా రాయప్రోలుగేయం విశేషాలు ప్రకటనలు దరణ. వాతావరణము 7 తెలుగున వా॥ 7-15 గ్రామస్థుల కార్యక్రమం గీతావళి 7-30 డి. సూర్యప్రభ వయులిన్ 7-45 హరిశ్చంద్ర బలిజేపల్లి లక్ష్మీ కాంతకవి నాటకమునకు రేడియో అనుకరణ హరిశ్చంద్ర అద్దంకి శ్రీరామమూర్తి 9 ఆంగ్లమున వా॥ 9-15 గీతమంజరి (రి). ఎం. ఎస్. రామారావు 9-30 ముగింపు.

మద్రాసు (ఎ)

ఉ 7 స్వాగతము 7-30 ఎం. ఎస్. సుందరవరదన్ 8 ఆంగ్లమున వార్తలు.

మ. 12-30 లక్ష్మీ సూర్యనారాయణన్ 1 మహిళా మండలి ఓడను జరిపే ముప్పట నౌకా చరిత్ర గీతము ఇంటిలో హాస్యము తాతయ్య ప్రసంగం టి. రిన్నాదేవి సారంగివాద్యము కవితావళనము 1-30 ఆంగ్లమున వా॥ 1-40 హిందీలో వా॥ 1-50 ఫిలిం సంగీతం (రి). 2-10 (బి) వలె. 4 (బి) వలె. 4-30 పాశ్చాత్య సంగీతం (రి).

సా 5-30 వి. కె. కణ్ణయ్య నాదస్వరం 6 ఆంగ్లమున వా॥ 6-10 స్థానిక ప్రకటనలు వాతావరణము 6-20 ఏ. ఎస్. రాజరత్నం 7 క్లారినెట్ నిలయ విద్వాంసుడు 7-30 తమిళమున ప్రసంగం 7-45 (బి) వలె. 8-15 రాగం తానం పల్లవి. మువిరి సుబ్రహ్మణ్యయ్యర్ గ్రాహం 9 ఆంగ్లమున వా॥ 9-15 ఆంగ్ల ప్రసంగం 9-30 (బి) వలె 10 పాశ్చాత్య సంగీతం (రి). 10-30 ముగింపు.

మద్రాసు (బి)

ఉ 7 తెలుగున వా॥ 7-15 ఎస్. పి. వసంతకోకిలం (రి). 7-30 (ఎ) వలె

మ 12 కార్మికుల కార్యక్రమం 12-30 (ఎ) వలె. 1 గీతమాలిక (రి). 1-30 (ఎ) వలె. 1-40 ఫిలిం సంగీతం (రి). 1-50 తెలుగున వా॥ 2 చిల్లాబా వియ విద్వాంసుడు 2-15 ఆర్. కృష్ణవేణి రాధాకృష్ణన్ వీణ 4 ఎ. రామమూర్తి అయ్యర్.

సా 5-30 (ఎ) వలె. 6-20 సాయం సంగీతం (రి) 6-30 గ్రామస్థుల కార్యక్రమం వ్యవసాయగోష్ఠి ఏ దేశమేగినా రాయప్రోలుగేయం విశేషాలు ప్రకటనలు దరణ. వాతావరణము 7 తెలుగున వా॥ 7-15 గ్రామస్థుల కార్యక్రమం గీతావళి 7-30 కాలంహూప్ నిరంతర బాల్యము ప్రసంగం గోవిందరాజుల వెంకటసుబ్బారావు 7-45 గీతమంజరి (రి). 8 కర్నాటదేశ జానపదగేయాలు 8-15 (ఎ) వలె. 9-30 తిరువల్లాడు వాయల్ త్రిసాధన 10 సినిమా పాటలు (రి) గుణనందరి కథ. మొదటిరాత్రి. రాజముక్తి. చక్రధారి. ఏకై పడుంపొడు. సైరికారి. జవాన్. లర్జా కాయర్ 10-30 ముగింపు.

హైద్రాబాద్

ఉ 7 తెలుగున వా॥ 7-15 హిందీలో నేటి కార్యక్రమ సమీక్ష 7-20 మదుసూన్నాయుడు డి. వి. సుబ్రహ్మణ్యశాస్త్రి 8 ఆంగ్లమున వా॥ 8-15 కమలమ్మాళ్ 8-30 ఖయాల్ రియాజుద్దీన్‌ఖాన్ 8-4 తుమ్రీ కజన్ ప్రభావతి ముషారిన్.

మ 12-30 దూన్‌చాలో (రి). 1 ఫీ సంసార్ 1-40 ఆంగ్లమున వా॥ 1-40 వయొలిన్ (రి) 1-50 తెలుగున వా॥.

సా 5-30 బాలవినోదం పువ్వుల ప్రసంగం అభినయము పాటకథ రచన టి. వి. గంగాధరరావు తిమింగలంకథ పొడుపుకథలు బాలగోష్ఠి 6 ఆంగ్లమున వా॥ 6-10 స్థానిక ప్రకటనలు 6-20 పాంగి అమీర్ ఖాన్ 6-30 తుమ్రీ రియాజుద్దీన్‌ఖాన్ 6-45 గ్రామసీమ అధికారోత్పత్తి మరపేద్యము ప్రసంగము వయొలిన్ పై ఎంకిపాట 7 తెలుగున వా॥ 7-15 గ్రామసీమ అన్నమయం నాటికరచన సత్యనారాయణమూర్తి విశేషాలు మార్కెట్ ధరలు వాతావరణము 8-15 ఉర్దూలో వార్తా సమీక్ష 8-30 దాద్రా రియాజుద్దీన్‌ఖాన్ 8-40 ఆంగ్లమున కార్యక్రమం 9 ఆంగ్లమున వా॥ 9-15 హిందీలో వా॥ 9-30 తెలుగు ఉర్దూలో నాటిక 10-15 ముగింపు.

మెషినరీ అమ్మకము

దిగువ తెల్పినవాటిని కొనుటకు

సీలుచేసిన కవర్లలో ఆఫర్లు (Alternative Offers) పంపగోరెదము: (ఎ) సిమెంట్ హాలో బ్లాక్ మేకింగ్ ఫాక్టరీ (బి) సిమెంట్ హాలో బ్లాక్ మేకింగ్ ప్లాంటు, దాని పరికరములు (సి) ఫాక్టరీ బిల్డింగు. ఫాక్టరీ సైదాపేట కలక్టర్ ఆఫీసుకు ఎదురుగా మౌంట్ రోడ్డుమీద ఉన్నది. (ఎ),(బి),(సి) అయిటములయొక్క ఆస్తుల పూర్తివివరము, అమ్మకపు షరతుల వివరము చైర్మన్‌గారికివ్రాసి తెప్పించుకొనవచ్చును. టెండరు చేయదలచినవారు బయానాగా రు. 1000/-లు చెల్లించవలెను. టెండర్లు చైర్మన్‌గారికి ది. 31-3-1951 సా. 4 గం.ల లోపున చేరవలెను.

ఎ. రాఘవరెడ్డి, చైర్మన్,
మద్రాస్ సిటీ ఇంప్రూవ్‌మెంటు ట్రస్టు.
60, జి. ఎస్. రోడ్డు, త్యాగరాయనగర్,
మద్రాసు, ది. 8-3-51.

పురుషులు ప్రేమించు సుగంధముతో
కాష్మీర్ బొకే
పరిమళద్రవ్యములను
వాడుడు



యవ్వనపుసొంపును, లావణ్యమగు ముఖసౌందర్యమునకు, శాశ్వతమైన అందముకొరకూ కాష్మీర్ బొకె టాల్కం పౌడరును విరివిగా అద్దుకొనుడు. శరీరముమీద ఎక్కువగా యున్న తడిని పీల్చును... చెమటను, దురదను తొలగించును... దినమంతయు, మీకు చల్లదనమును సువాసనను ఉల్లాసమును ఇచ్చును. నేడే ఒక కాష్మీర్ బొకె టాల్కంపౌడరు డబ్బాను యింటికి తీసుకొనిపొండు!

కాష్మీర్ బొకె టాల్కమ్ పౌడరు
కాల్గేట్ 1806 నుంచీ నాణ్యమునకు ప్రసిద్ధిగాంచినది.

బ్యాంక్ ఆఫ్ బరోడా, లిమిటెడ్.

(స్థాపితము : 1908)

అనుమతిపొందిన మూలధనం	రు. 2,40,00,000	వెచ్చించబడిన మూలధనం	రు. 1,00,00,000
జారీచేసి, తరువాతచేసిన మూలధనం	రు. 2,00,00,000	రిజర్వు నిధులు	రు. 1,21,00,000

హెడ్ ఆఫీసు: బరోడా

మద్రాసు బ్రాంచి: 8, ఎఱ్ఱబాలుచెట్టివీధి, జి.టి. ఫోన్:2675.
కోయంబత్తూరు బ్రాంచి: 55, పెద్ద బజారు వీధి, ఫోన్ 280.

భారతదేశమున అన్ని కేంద్రములలో బ్రాంచీలు, ఏజన్సీలు ఉన్నవి

అన్నిరకముల దేశీయ-విదేశీయ బ్యాంకింగువ్యాపారంచేయబడును. అంగీకరింపబడిన కాలదార్లకు స్టర్లింగ్, డాలర్ క్రెడిట్లు యేర్పాటుచేయబడును, విదేశీ నిధుల వ్యాపారము చేయబడును. ఇండోర్, హో. ప్రదేశాలమీద ద్రవ్యమును ఇతర వ్యాపారములను పొదుపుగా ఈ బ్యాంకువారు ఏర్పాటు చేసియున్నారు.

కల్లూరి గోపాలరావు, మద్రాసు బ్రాంచి మేనేజరు.
డబ్ల్యు. జి. గ్రాండ్ వాటర్, జనరల్ మేనేజరు.

బాబు స్వీట్స్

బాబు కన్ఫెక్షనర్
26, ముత్తయ్య ముదలియీధి,
చాకలిపేట, మద్రాసు.

ఉత్తర ప్రత్యుత్తరములు ఆంగ్లములోనే వుండవలెను.
ఫోన్: 8922

సుబ్బయ్య: అరే! కోపంగా ఉన్నారే? ఏమి జరిగింది?

గణపతి: ఏమి చెప్పను. చాలమంది చదువుకున్నవాళ్లు మా ఆఫీసులో యుంది, వాళ్లకి తగినంత సొమ్ము యిచ్చినా పని నడవకుండా ఉందంది. ఎవరేమి చేస్తారు.

సుబ్బయ్య: మా ఆఫీసూ అలాగే ఉండేది. అప్పుడు మా స్నేహితుని సలహా ననుసరిస్తే అంతా చక్కబడింది.

గణపతి: ఏలా చేశారో చెప్పండి?

సుబ్బయ్య: మరేమి లేదు. ఒక కప్పు "టి" మధ్యాహ్నము మీ పనివాళ్లకు యివ్వండి తెలుస్తుంది. చాల ఖర్చుకూడ కాదు.

ఏమిటి! ఈ 'టి'! అది ఖర్చు తక్కువగు దేశీయ పానీయము. అది అలసటను పోగొట్టును. సులభముగా తయారు చేయవచ్చును. అన్ని చోట్లా దొరకును. ఒక కప్పు త్రాగితే దాని విలువ మీకే తెలుస్తుంది.

టీ

సెంట్రల్ "టి" బోర్డువారివల్ల ప్రచురింపబడినది.

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, 7, Thambu Chetty St, Madras.